జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 183 | హైదరాబాద్, ఏప్రిల్ 22 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## ఆక్సిజన్ ట్యాంక్ లీక్...

- 22 మంది రోగులు దుర్మరణం
- ఆ ప్రాంతమంతా వ్యాపించిన గ్యాస్
- నిలిచిపోయిన ఆక్సిజన్ సరఫరా



ముంబై, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో కరోనా మహమ్మారి తీవ్రతతో ఆక్సిజన్ సిలిండర్ల కొరత పట్టి పీడిస్తోంది. మహారాష్ట్రలోని పలు నగరాల్లో ఆక్సిజన్ కొరత తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో మహారాష్ట్ర నాసిక్‌లోని ఓ ఆసుపత్రి వద్ద జరిగిన షాకింగ్ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో 22 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఆక్సిజన్ నింపుతుండగా ఆక్సిజన్ ట్యాంక్ అకస్మాత్తుగా లీక్ కావడం ప్రారంభమైంది. దీంతో ఆ ప్రాంతమంతా గ్యాస్ వ్యాపించడంతో అక్కడ తీవ్ర భయాందోళన వాతావరణం ఏర్పడింది. అగ్నిమాపక దళ సిబ్బందిని తరలించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. నగరంలోని జాకీర్ హుస్సేన్ ఆసుపత్రిలో బుధవారం ఈ సంఘటన జరిగింది. ఈ పరిణామంతో ఆక్సిజన్ సరఫరా 30 నిమిషాల పాటు నిలిచిపోయింది. ఫలితంగా ఆక్సిజన్ అవసరమయ్యే 80 మందిలో 31 మంది రోగులను ఇతర ఆసుపత్రులకు తరలించారు. దీనిపై మహారాష్ట్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్పందించారు. మరింత సమాచారం సేకరించిన తరువాత ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. మృతుల బంధువులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. నాసిక్ సంఘటనపై దర్యాప్తునకు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్టు, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వెల్లడించింది. మరోవైపు నాసిక్ విషాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. కాగా మహారాష్ట్రలో గత 24 గంటల్లో 58,924 కొత్త కోవిడ్-19 కేసులు నమోదయ్యాయని రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 351 మంది మరణించారు. దీంతోమొత్తం కేసులు 38,98,262కు చేరుకోగా, మరణాల సంఖ్య 60,824కు చేరుకుంది.

## భద్రాద్రిలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



భద్రాచలం,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: భద్రాచల క్షేత్రంలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణ వేడుక కమనీయంగా సాగింది. సరిగ్గా పన్నెండు గంటలకు జిలకర్ర, బెల్లం పెట్టారు. అనంతరం మాంగళ్యధారణ జరిగింది. ఈ కమనీయ వేడుక రామ భక్తుల్ని ఆనంద పారవశ్యంలో ముంచెత్తింది. రాములోరి కల్యాణానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు సమర్పించారు. కరోనా మహమ్మారి వల్ల భక్తజనుల సందడి లేకుండానే కల్యాణ వేడుకలను నిర్వహించారు. ఇవాళ కల్యాణం ముగియడంతో రేపు శ్రీరామచంద్రుడి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం జరగనుంది. కొవిడ్ కారణంగా పూజలు, తీర్థ ప్రసాదాలు నిలిపివేశారు.

భద్రాద్రిలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

ఈ వేడుకల్లో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య దంపతులు, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, ఎస్పీ సునీల్ దత్, జేసీ కర్నాటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బాలసాని, ఎండోమెంట్ కమీషనర్ అనిల్ కుమార్ దంపతులు, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తెల్లం వెంకట్రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఇది తెలంగాణ విజయం.. కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త జోనల్ విధానాన్ని కేంద్రం ఆమోదించడం సంతోషకరం అని మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. కొత్త జోనల్ విధానానికి ఆమోదం పొందడం తెలంగాణ విజయం అని అన్నారు. ప్రభుత్వ నియామకాల్లో స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు దక్కనున్నాయి. కొత్త జోనల్ విధానంతో యువత న్యాయమైన వాటా పొందొచ్చు అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలని మంత్రి హరీష్ రావు పూజలు



సిద్దిపేట, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా బారిన పడ్డ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సిద్దిపేట పట్టాభి రామాలయంలో మంత్రి హరీష్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఇది అత్యంత ప్రసిద్ధి చెందిన రామాలయం. సిద్దిపేట ఊరు పుట్టినప్పుడు ఈ పట్టాభి రామాలయం నిర్మించారని పురాణాల్లో చెప్పిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ప్రతి ఏడాది అత్యంత వైభవంగా ఈ ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం జరుగుతందన్నారు. కరోనా కారణంగా ఈ ఏడాది కేవలం అర్చకులు మాత్రమే ఈ వేడుకలను నిర్వహించారని, భక్తులను అనుమతించలేదని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అన్ని దేవుళ్ల ఆశీర్వాదాలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ త్వరగా కోలుకొని పరిపాలనా కొనసాగించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దేవాలయాలకు సీఎం కేసీఆర్ పూర్వ వైభవం తీసుకొస్తున్నారు. (మిగతా 2లో...)

## తెలంగాణ ప్రజలను కాపాడుకుంటాం:ఈటల



కరీంనగర్,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎన్ని వందల కోట్ల రూపాయాలైనా ఖర్చు పెట్టి తెలంగాణ ప్రజలన కాపాడుకుంటాం అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారని తేల్చిచెప్పారు. హుజురాబాద్ మండలంలో కన్నుల పండువగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో మంత్రి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కరోనా కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీతారాముల కల్యాణోత్సవం వేడుకలు నిరాడంబరంగా కొనసాగాయి. వచ్చే కల్యాణోత్సవం అయినా కోట్లాది మంది సమక్షంలో జరగాలని ప్రార్థించాను. కరోనా అంతం కావాలని కోరుకున్నా. పాడి పంటలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి. కరోనా కష్ట కాలంలో ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటిస్తూ పారద్రోలాలి. ప్రభుత్వానికి తోడుగా నిలవాలన్నారు. సెకండ్ వేవ్‌లో గత వారం పదిరోజులుగా కేసులు అధికమవుతున్నాయి. పాజిటివ్ కేసులు పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆక్సిజన్, బెడ్ల కొరత లేకుండా ప్రజానీకాన్ని ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ కరోనా నుంచి త్వరగా కోలుకోవాలని ప్రార్థించినట్లు మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## సోమాజిగూడ యశోద ఆస్పత్రికి కేసీఆర్



హైదరాబాద్,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కోవిడ్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లారు. సాధారణ హెల్త్ చెకప్‌తో పాటు సిటీ స్కాన్ చేయించుకోనున్నారు. వైద్య పరీక్షల అనంతరం కేసీఆర్ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు చేరుకుంటారు. కరోనాకు సంబంధించిన స్వల్ప లక్షణాలతో కేసీఆర్ కొద్ది రోజులుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ఐసోలేషన్‌లో ఉన్నారు. సీఎంకు కరోనా సోకడం నిజమేనని తెలంగాణ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ ధృవీకరించారు. కొద్దిరోజుల క్రితమే ఆయన నాగార్జున సాగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు మద్దతుగా ఆయన హాలియా ఎన్నికల సభలో పాల్గొన్నారు. నోముల భగత్‌కు కూడా కరోనా సోకింది. ఇక సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని ఆయన వ్యక్తిగత డాక్టర్ ఎమ్‌వీ రావు తెలిపారు. జ్వరం, జలుబు లక్షణాలు కనిపించడంతో సీఎం కేసీఆర్‌కు రాపిడ్ టెస్టులు చేశామని, కరోనా పాజిటివ్ వచ్చిందని ఆయన చెప్పారు. (మిగతా 2లో...)



## తెలంగాణలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి: లక్ష్మణ్

హైదరాబాద్,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేయాలని గవర్నర్‌కు బీజేపీ నేత లక్ష్మణ్ ఈ మెయిల్ పంపారు. ప్రభుత్వానికి ఎన్నికలపై ఉన్న సోయి.. ప్రజల ప్రాణాలపై లేదన్నారు. మినీ మున్సిపల్ ఎన్నికలను వెంటనే వాయిదా వేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల వాయిదా అవసరం లేదనటం బాధ్యతారాహిత్య మన్నారు. తెలంగాణలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ నామమాత్ర మంత్రిగా మారాడని విమర్శించారు. యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన చర్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కరోనా కట్టడికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తామన్న సీఎం మాటలు బూటకమన్నారు. ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీట్‌మెంట్ చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు. కరోనా చికిత్సను వెంటనే ఆరోగ్యశ్రీలో చేర్చాలన్నారు.

## 26న భారత్‌బంద్‌కు భారత మావోయిస్టు పార్టీ పిలుపు



న్యూఢిల్లీ ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 26న భారత్‌బంద్‌కు భారత మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఏప్రిల్ 19న బీజాపూర్ జిల్లాలోని బొత్తలంకపాలగూడెంలో డ్రోన్ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివాసీ ప్రాంతాల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దాడులను ప్రజలు ఖండించాలన్నారు. సమాధాన్ ప్రహార్ దాడులను కేంద్రప్రభుత్వం పోలీసులు జీర్ణించుకోలేకపోతున్నారని భారత మావోయిస్టు పార్టీ తెలిపింది.



# ఉదయం అక్కడ, మధ్యాహ్నం ఇక్కడ.. డిస్పెన్సరీలో వైద్యుడు

క్యాతనపల్లి, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:మందమర్రి ఏరియా కోల్ బెల్ట్ ప్రాంతంలో వేలాది మందికి వైద్యం అందించే రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి ప్రస్తుతం రెండు డిస్పెన్సరీలు సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే బుధవారం వైద్యులపై ఉద్యోగ ఒత్తిడిని చూపే డిస్పెన్సరీల పని తీరు బయట పడింది. అందులో భాగంగానే ఆంధ్రాబ్యాంక్ సమీపంలోని డిస్పెన్సరీలో ఉదయం వైద్యుడు రోగులను పరీక్షిస్తూ అదే వైద్యుడు మధ్యాహ్నం రాజీవ్ చౌక్ లోని డిస్పెన్సరీలో సేవలు అందించడం ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ఒత్తిడికి గురిచేస్తుందన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. డిస్పెన్సరీలో స్వీపర్, డాక్టర్, స్టాఫ్ నర్స్, వార్డు బాయ్ ఉండాల్సి ఉండగా పలువురు సిబ్బంది రెండు చోట్ల పని చేయడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకే వైద్యుడు రెండు చోట్ల పనిచేయడం తో వైద్యానికి వచ్చిన కార్మికులు, కార్మిక కటుంబ సభ్యులు వైద్యుడు లేక వెనుదిరిగి వెళ్లడం జరుగుతుందని కార్మికుల బాహాటంగానే చర్చించుకుంటు న్నారు. ఉద్యోగ ఒత్తిడి, ఉన్నతాధికారులు ఆదేశాలను పాటించక తప్పదన్నట్లు వైద్యులు, సిబ్బందిపై పడే పని భారం మానసికంగా కృంగివేస్తుందన్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పేరుకే ఏరియా ఆసుపత్రి... ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించామంటూ ప్రగడ్భాలు పలుకుతూనే అధికారులు వైద్య సిబ్బందికి పనికి మించిన భారం మోపడం పట్ల అధికారుల తీరుపట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో కరోనాతో యువకుడి మృతి : బెల్లంపల్లి ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుడికి కరోనా సోకగా కుమారునికి సైతం కరోనా రావడంతో బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందించగా,



మెరుగైన వైద్యం కోసం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆసుపత్రి పరిసరాల్లో చర్చించుకుంటున్నారు. చికిత్స పొందుతూ కరోనాతో యువకుడు మృతి చెందడంతో తనయుని మృతదేహాన్ని తీసుకెళ్లడం, అధికారులు అంబులెన్స్ ఏర్పాటు? పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీరాముని ఆశీస్సులు రాష్ట్ర, దేశ ప్రజలపై ఉండాలి:గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లోని గోపనపల్లి హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ సీతా రామ చంద్రుల కరుణా కటాక్షాలు, ఆశీస్సులు రాష్ట్ర, దేశ ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని, యావత్ ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి నుంచి త్వరగా దేశ ప్రజలను ప్రధానంగా మన రాష్ట్రానికి విముక్తి కలగాలని ఆ శ్రీరామ్ చంద్రుడిని మనసారా కోరుకుంటున్నాని అన్నారు. రాష్ట్రంలో దేశంలో రోజు రోజుకు కరోనా కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అవసరం ఉంటె తప్ప బయటికి వెళ్ళవద్దు ఒకవేళ వెళ్లిన తప్పనిసరిగా మాస్క్ ధరించి భౌతిక దూరం పాటించాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు గోపనపల్లి సభ్యులు, భక్తులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి కార్పొరేటర్ కి వినతి పత్రం అందజేసిన భేరీ రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీలో కొన్ని వీధుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు లేవని వాటిని త్వరగా నిర్మించాలని కోరుతూ గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీలో కొన్ని వీధుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేవు120 నుండి 151 వరకు 600 నుండి 6 24 వరకు 420 నుండి 439 వరకు 90 నుండి 101 వరకు 52 నుండి 62 వరకు 62 నుండి 72 వరకు 1 నుండి 20 వరకు 303 నుండి 315 వరకు 500 నుండి 512 వరకు 375 నుండి 384 వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని కోరారు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా కొన్ని గల్లీలో సిసి రోడ్లు లేవు 601 నుండి 610 వరకు 577 నుండి 584 వరకు 568 నుండి 577 వరకు 548 నుండి 560 వరకు 380 నుండి 403 వరకు 374 నుండి 390 వరకు 477 నుండి 468 వరకు 440 నుండి 450 వరకు 468 నుండి 478 వరకు త్వరగా కాలనీలో మౌలిక వసతుల కొరకు కృషి చేయాలని కోరారు. దీనికి కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ కాలనీకి జిహెచ్ఎంసి అధికారులను తీసుకొచ్చి ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కె నరసింహ యాదవ్, బుచ్చయ్య యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, శివకుమార్, చంద్రశేఖర్ యాదవ్, సంజీవ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# "కళ్యాణం కమనీయం"

### పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం
### కోవిడ్ నిబంధనలతో భక్తులకు అనుమతి



ఆసిఫాబాద్ ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని జన కపూర్ లో గల శ్రీ కోదండ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నిమ్మ కంటి సంతోష్ శర్మ, వినయ్, శ్రీధర్, లు నిరాడంబరంగా కన్నులపండుగగా నిర్వహించారు. చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రంలో అభిజిత్ లగ్నమున మధ్యాహ్నం 12, 04 నిమిషములకు కోవిడ్ నిబంధనలతో పరిమిత సంఖ్యలు భక్తుల మధ్య సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణాన్ని పురస్కరించుకొని ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, లోకకళ్యాణార్థం అర్చన, మంగళ హారతి, మంత్ర పుష్పాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి జిల్లా పరిషత్ చైర్మన్ కోవ లక్ష్మి పట్టు వస్త్రాలను అందజేశారు. రాత్రి భక్తులు భజన కార్యక్రమాన్ని చేపట్టారు. కోవిడ్ నిబంధనలను ఉల్లంఘించకుండా ఉండేందుకు స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణములోని బ్రాహ్మణవాడ కు చెందిన భక్తుడు మంతెన రవీందర్ శర్మ వివాహ వేడుకలకు తిలకించేందుకు వచ్చిన భక్తులకు వేడి నుండి ఉపశమనం పొందేందుకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ, సభ్యులు యాదగిరి, సుధాకర్, శైలేందర్, గుండా శంకర్, తూజాల్ పురం మురళి గౌడ్, పాల్గొన్నారు.

## జిల్లాలో నిరాడంబరంగా సీతారాముల కళ్యాణం
### కోవిడ్ నిబంధనలు పాటిస్తూ వేడుకల్లో పాల్గొన్న భక్తులు





మంచిర్యాల ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వైరస్ ప్రభావం అన్ని పండగలపై పడింది. దీంతో జిల్లా లో పండగలన్నీ కళ తప్పాయి. బుధవారం జిల్లాలో సీతారాముల కల్యాణోత్సవం భక్తుల లేకుండానే జరిగింది.చాలా ప్రాంతాల్లో అతి తక్కువగా బక్తులు రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చారు. వివిధ గ్రామాల్లో జరిగే శ్రీరామ కల్యాణోత్సవాలకు గ్రామస్తులంతా ఉత్సవాల్లో పాల్గొని వేడుకలను కనుల పండుగ గా జరుపుకునేది. అయితే కరోనా కారణంగా శ్రీరామ కళ్యాణం సందర్భంగా మండపాలు బక్తులు లేక వెలవెల పోయాయి. గతేడాది కరోనా లాక్ డౌన్ కారణంగా జిల్లా లో సీతారాముల కళ్యాణం నిరాడంబరంగా నిర్వహించారు. ఈ ఏడాది కూడా కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో భక్తులను అనుమతించలేదు. జిల్లా లోని ఉదయం 10.30 గంటలకు స్వామివారి కల్యాణఘట్టం ప్రారంభం అయ్యింది. కరోనా నిబంధనల దృష్ట్యా భక్తులకు అనుమతిని నిరాకరించారు. సీతారాములకు పలు ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపిపి లు , మరి కొన్ని ప్రాంతాల్లో గ్రామ పెద్దలు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యల లో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు , బెల్లంపల్లి లో దుర్గం చిన్నయ్య రాములోరి కళ్యాణ వేడుకలలో పాల్గొన్నారు. కొవిడ్ వ్యాప్తి నేపథ్యంలో కొద్ది మంది అథితులకు మాత్రమే పాల్గొన్నారు. కొందరు అర్చక స్వాములు రామయ్య తరపున, మరికొందరు అర్చకులు సీతమ్మ తరపున ప్రతినిధులుగా వ్యవహరించి ఎదుర్కోలు ఉత్సవాన్ని కనుల పండువగా జరిపారు. నేడు శ్రీరాముని మహాపట్టాభిషేకం జరగనుంది. ఐతే కోవిడ్ కారణంగా ప్రత్యేక పూజలు, తీర్థ ప్రసాదాలను ఆలయ అధికారులు నిలిపివేశారు.

## స్వచ్ఛత ఒక్క జిహెచ్ఎంసి తోనే సాధ్యం కాదు..
### ప్రజలు సైతం భాగస్వాములు కావాలి:ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ అపార్ట్మెంట్స్ కాలనీ వాసులకు బుధవారం నాడు స్వచ్ఛ ఆటోలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో స్వచ్ఛతను, పారిశుధ్యాన్ని ఒక ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం జిహెచ్ఎంసి తోనే సాధ్యం కాదని, ప్రజలు సైతం భాగస్వాములు కావాలని అన్నారు. తడి పొడి చెత్త సేకరణ కోసం పంపిణీ చేసిన బుట్టలను వినియోగించి ఇంటి వద్దకు వచ్చి స్వచ్ఛ ఆటో లోని వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు గారు,డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, కాలనీ వాసులు టిఆర్ఎస్ నాయకులు చిన్నోలు, వెంకట్ రావు, సంతోష్ కుమార్, వాసుదేవరావు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలని మంత్రి హరీష్ రావు పూజలు

(మొదటి పేజీ తరువాయి)

ఆలయాల అభివృద్ధికి నిధులు కూడా కేటాయిస్తున్నారని చెప్పారు. యాదాద్రిని అత్యంత వైభవంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ పట్టాభి రామాలయం పునర్ నిర్మాణం కోసం రూ. 2 కోట్ల 10 లక్షల నిధులు మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధికి మారుపేరుగా సిద్దిపేట నిలిచిందని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.

## సోమాజిగూడ యశోద ఆస్పత్రికి కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఫామ్ హౌస్‌లో కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారన్నారు. ఒక వైద్య బృందం కేసీఆర్ ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షిస్తోందని డాక్టర్ ఎమ్‌వీ రావు తెలిపారు.

### బెల్లంపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం
### .. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దంపతులు



బెల్లంపల్లి ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:ఎంతో కన్నుల పండుగగా ఆర్బాటంగా జరగాల్సిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కరోనా కారణంగా నిబంధనలు పాటిస్తూ కార్యక్రమాలు పరిమితంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నాడు. బుధవారం నాడు బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే దంపతులు దుర్గం చిన్నయ్య జయతార,లు ముఖ్య అతిథులుగా హాజరై తలంబ్రాలు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి సమర్పించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి-భీమాగౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింగం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు, చంద్రవెల్లి మాజీ సర్పంచ్ కోమ్మెర వీణ-లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కరోనా సందర్భంగా ప్రత్యేక శానిటేషన్ చర్యలు



బెల్లంపల్లి ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావుఇటీవల తీసుకున్న కరోనా నివారణ చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత పర్యవేక్షణలో లో బెల్లంపెల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో బుధవారం ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు వార్డ్ కౌన్సిలర్ సూరం సంగీత బానేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటో వార్డులోని ఫ్లైఓవర్ కి ఇరువైపులా మరియు కన్నాల బస్తీ, మధునన్ననగర్,లలో చెత్తాచెదారాన్ని తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయించి, రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చల్లించి హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్, జవాన్ ఇంద్రపాల్, మరియు మున్సిపల్ ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌గా తెరాస అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక



బెల్లంపల్లి ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపెల్లి మున్సిపాలిటీ 30 వ వార్డు కు జరుగుతున్న కౌన్సిలర్ ఎన్నికల్లో తెరాస అభ్యర్థి భరద్వాజ్ సుకేశిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల బరిలో కాంగ్రెస్ బిజెపి పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేసి రంగంలో ఉండగా బుధవారం నాడు ఆయా పార్టీల నాయకులతో మాట్లాడిన తర్వాత బరిలో నుండి కాంగ్రెస్ బీజేపీ అభ్యర్థులు విరమించుకోగా భరద్వాజ్ సుకేశిని కి పోటీ లేకుండా పోయింది. పోటీ నుండి విరమించు కోవడానికి కి సహకరించిన మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు కి బిజెపి నాయకులు రఘునాథ రావు కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



మధిర,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం ఆత్కూరు గ్రామం నందు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా ఆకాశమంత పందిరి వేసి ముత్యాల ముగ్గులు తీర్చిదిద్ది వేదపండితులు సాక్షిగా ఆత్కూరు గ్రామ సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి రామకృష్ణుల సాక్షిగా శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించడం జరిగింది ఈ కళ్యాణ కార్యక్రమం ప్రధాన అర్చకులు భైరవభట్ల రవి అదేవిధంరామాలయంలో గారు కోమటి రంగయ్య గారికుమారుడు శ్రీనివాస రావు దంపతులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ మరియు గ్రామ కమిటీ సభ్యుల సూచనలు మేరకు స్వామివారి కళ్యాణాన్ని తిలకించి చడం జరిగింది

## కరోనా విజృంభిస్తున్నది... జాగ్రత్తలు పాటించండి:పాలేరు ఎమ్మెల్యే కందాల



పాలేరు ఏప్రిల్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా:- కూసుమంచి మండలం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఈ రోజు పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి. కరోనా వైరస్ విజృంభిస్తున్న దృశ్య. పాలేరు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి..ముందు గా జాగ్రత్తలు పాటిద్దాం...కరోనా వైరస్ వ్యాప్తిని అరికడదాం..సాధ్యమైనంత వరకు ఇంటి వద్దనే ఉండండి.తరచూ చేతులను కడుగుతూ ఉండండి.అపరిశుభ్ర చేతులతో మోకాన్ని తాకకండి.తుమ్మినా దగ్గినా మోచేతిని అడ్డు పెట్టుకోండి.ఒకరికొకరు సామాజిక దూరం పాటించండి.తప్పనిసరి పరిస్థితులలో బయటకు వెళ్లాల్సివస్తే శానిటైజర్ వాడండి తప్పనిసరిగా మాస్క్ ధరించండి.

## 135వ మే డే జయప్రదంకై పోస్టర్ అవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:135 వ మే డె ను జయప్రదం చెయాలని కొరుతు బుధవారం %ఐట్బ% కొత్తగూడెం కార్యలయం లో పోస్టర్ అవిష్కరణ జిల్లా కమిటి అద్వర్యం లో చెయటం జరిగింది. అనంతరం జిల్లా అద్యక్ష కార్యదర్శులు .యస్ .కె.యాకుబ్ శావలి.డి.ప్రసాద్ లు మాట్లాడుతు దెశం లో నరెంద్ర మ్హెడి ప్రభుత్వం కార్మిక హోక్కుల ప్తె ఉక్కుపాధం మ్హెపుతుందని దిని వలన కొట్లాదికార్మికులు మంది నష్ట పోతునారని.కొట్లాడి సాదించుకున్న కార్మిక చట్టాలను మార్చుతు మ్హెడి తీసుకున్న నిర్ణయాల వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని.అది బడా కార్పొరెట్ కంపినలకు లాభం చెకుర్చుతీందని మండిపడారు. ప్రభుత్వరంఘ సంస్తలను మొత్తం కూడా ప్రవ్వెటు పరం చెస్తు దెశాని దివాళ తీసె విదంగా మ్హెడి చర్యలు ఉనాయని అనారు.సమాన పనికి సమాన వెతనం అమలు చెయాలనిఅనారు.కెంద్ర.రాష్ట ప్రభుత్వాల కార్మిక వ్యతిరెఖ విదనాలకు వ్యతిరేఖంగా 135 వ మే డె ను కార్మిక వర్గం జయప్రదం చెయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఇఫ్టూ జిల్లా ఉపాద్యక్షులు యన్ .సంజీవ్ .అర్ .మదుసూదన్ రెడ్డి.జిల్లానాయకులు. గౌనెల రమేష్ .పి.సతీష్ .యం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొనారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఉప్పల్లోని రామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ మందుముల్ల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతం హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఇంటూరి దంపతులు

పాలేరు ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంజీళ్ళచేరువు గ్రామంలో గల శ్రీ సీతరామచంద్ర స్వామి దేవస్థానం నందు రాముని కళ్యాణము కనుల పండుగ గా జరిగింది . ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథులుగా ఖమ్మం డిసిసిబి డైరెక్టర్. ఇంటూరి శేఖర్, వారి సతీమణి జెడ్ పి టి సి సభ్యులు బేబీ శేకర్. పాల్గొని కల్యాణం జరిపించారు ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన. చైర్మన్ బొడ్డు నరేందర్, శ్రీ సీత రామచంద్ర స్వామి దేవస్థాన చైర్మన్ చెన్న వెంకన్న,రామాలయం పాలకమండలి సభ్యులు కొండం నాగయ్య, గోగులా అంజయ్య, చింతలపాటి రామకృష్ణ, నాగమణి, నాగేశ్వరరావు ,అర్చకులు శ్రీమన్నారాయణ చార్యులు,సీత రామాంజ చర్యలు, సర్పంచ్ కొండ సత్యం ఎంపీటీసీ ఉమ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోపి హరినాద్, గ్రామ పెద్దలు ఐ తగని చిన్న నరసింహ రావు,గోపగని ముత్తయ్య, బాలేబొయిన రమేష్,మల్లెల రవి కొండ వెంకన్న, కుమ్మరికుంట్ల వీరబాబు, గుద్దటి బిసు మరియు భక్తులు కోవిడ్ నిబంధనలను అనుసరించి పాల్గొన్నారు..



# ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు బియ్యం పంపిణీ చేసిన మంత్రి





బాలపూర్, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలోనే తెలంగాణ రాష్ట్ర లో ప్రైవేట్ స్కూల్లో పని చేసే టీచర్స్ కు రెండు వేల తొమ్మిది వందల (2900) మెట్రిక్ టన్నుల సన్న బియ్యంనీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయం చేయడం జరిగిందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో 17వ డివిజన్ లో ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో ఉన్నటువంటి శ్రీధర్ రెడ్డి రేషన్ షాప్ (1599004)లో ప్రైవేట్ స్కూల్ లలో పని చేసిన ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు 25 కిలోలు సన్నబియ్యం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... బాలాపూర్ మండలంలో దాదాపు 1752 ఉపాధ్యాయులకు, ప్రైవేట్ స్కూల్ లలో పనిచేసే టీచర్స్ రాష్ట్ర ప్రభుత్వం 25 కిలోలు సన్నబియ్యం ఇన్నా, 2000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. కరోనా మహమ్మారి వైరస్ నేపద్యంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు జీవనోపాధి లేక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆలోచించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, వారికి సాయం చేయాలనే దృక్పథంతో రాష్ట్ర మొత్తము 2900 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం తో పాటు ఉపాధ్యాయులకు రెండు లక్షల 12 వేల మందికి, 2000 చొప్పున వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇంకా కొంత మంది ఉపాధ్యాయులకు రాని ఎడల వారిని స్వీకరించి అందరికి వచ్చేటట్లు చేస్తారని హామీ ఇచ్చారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మన సీఎం కేసీఆర్ తీసుకోవడం అంటే నిరుపేదలకు ఆర్థిక సాయం అందించడంలో ఆయనకు సాటి లేరు అని కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేసి ఉపాధ్యాయులు ఎన్నో ప్రభుత్వాల పరిపాలన లో ఇలాంటి మంచి నిర్ణయం తీసుకొని ఇలా ఇవ్వడంలో మొట్టమొదటి ముఖ్యమంత్రి, అని మనస్ఫూర్తిగా కరోనా మహమ్మారి నుండి తొందరగా కోలుకోవాలని తెలంగాణ యావత్ ప్రజల కోరుకుంటూ టీచర్స్ అందరూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, బాలపూర్ మండల సిబ్బంది, మీర్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ లార్డ్స్ స్కూల్ కరస్పాండెంట్ సిద్ధల చిన్న బీరప్ప, బడంగ్ పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు భీమిడి సప్న జంగారెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, బాలు నాయక్, కంటెస్టెంట్ కార్పొరేటర్ లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, ఖలీల్, ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, అభిమానులు కార్యకర్తలు యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా రాములోరి కళ్యాణ వేడుకలు



పరిగి, 21 ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : నిరాడంబరంగా రాములోరి కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కళ్యాణానికి పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరయ్యారు. పరిగి పట్టణ బహార్ పెట్ హనుమాన్ మందిర్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ పూజ లో స్థానిక శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ నిండు నూరేళ్లు , ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో శ్రీ సీతారాముల దీవెనలు ఉండాలని కొనియాడారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి



జగిత్యాల, ఏప్రిల్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శ్రీ భక్తమార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ సీతరాముల కళ్యాణ మహోత్సవానికి జగిత్యాల పట్టణ ప్రజల తరపున పట్టు వస్త్రాలను మున్సిపల్ ఛైర్పర్సన్ డా.బోగ శ్రావణి ప్రవీణ్ దంపతులు స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

మేడిపల్లి, ఏప్రిల్21 (ప్రజాపాలన ప్రతినిధి) : మేడిపల్లిలోని శ్రీశ్రీశ్రీ సీతారమచంద్ర స్వామి దేవాలయంలో ట్రస్ట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి, పాశం శశిరేఖ దంపతులు, అనంత రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కల్యాణాన్ని కోవిడ్ నిబంధనలు అనుసరించి నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా భవ్య రామ మందిర నిర్మాణం జరగాలని, కోవిడ్ కారోన వైరస్ నుండి తొందరగా విముక్తి కలగాలని స్వామి వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిలు, పంగ అర్జున్ కమిటీ సభ్యులు బలరాజ్ గౌడ్, ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బ్రహ్మయ్య చౌదరీ, చంద్రయ్య గౌడ్, వెంకటేష్, వంశీకృష్ణ మల్లం వెంకటేష్, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



మేడిపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డలోని శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చిల్కానగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కోవిడ్ నిబంధనలు పాటిస్తూ కళ్యాణ వ ు ాఎ ూ ఆ ్ స ఎ ా ని ్ నిర్వహించారు.తదనంతరం దేవాలయంలో సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సీత రామచంద్ర స్వామి దీవెనలు అందరి పై ఉండాలని, కరోనా పూర్తిగా తొలగిపోవాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి పంతులు కానయ్య, రాహుల్ మరియు కమిటీ సభ్యులు నేర్థం భాస్కర్ గౌడ్, మేకల శివా రెడ్డి,పండ్ల కిషన్ గౌడ్, మంకల్ నరసింహ ముదిరాజ్, ఆగం రెడ్డి, జగదీష్ ముదిరాజ్, భీమ్ రాజ్ , కోళ్ల రవి కుమార్ గౌడ్, అక్కటి మధు సుధన్,మల్లేష్ యాదవ్, బంటీ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

Jaibheem
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
www.ambedkarrajaneethi.com
ఆధ్వర్యంలో ,
బుద్ధ జయంతి రోజున
“జీవిత సాఫల్య పురస్కారాలు “
ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.
ఈ అవార్డును 65 సంవత్సరాల పైబడి, ప్రజలతో మమేకమై బహుజన సమస్యల మీద పోరాడిన అభ్యుదయవాదులు, కాపు, బలిజ ,బీసీలు, ఎస్సీలు ఎస్టీలు ,ముస్లిమ్స్,క్రిస్టియన్స్ Bhuddhists వర్గాలకు సంబంధించిన వ్యక్తులకు ఇవ్వటానికి నిర్ణయించి,ఈ దిగువ తెలిపిన వారిని కమిటీగా నియమించడం జరిగింది.
నిశాంత్ బహుజన
CWC,& Cine Director
73963229862
నేరెళ్ల కోటేశ్వరరావు బహుజన
CWC & Director
SnehaTV and AmbedkarTV
94400538583
ఆరేపల్లి రాజేంద్ర బహుజన
CWC, and Director Co-ordination
AmbedkarTV
9440918371
మీకు తెలిసిన ఆయా వర్గాల్లోని అర్హులైన వారి వివరాలు కమిటీకి 7-5 -21 తారీకు లోపు పంపించవలసినదిగా కోరుచున్నాను
కటికల శివ భాగ్య రావు బహుజన
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
జై పూలే జై భీమ్ జై భారత్

ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 22, ఏప్రిల్ 2021

# సోషలిస్టు పథంలో క్యూబా

క్యూబా విప్లవానికి గుండెకాయ లాంటి క్యూబన్ కమ్యూనిస్టు పార్టీ (పిసిసి)ఎనిమిదో మహాసభ ఇటీవల హవానాలో విజయవంతంగా ముగిసింది. ప్రతి అయిదేళ్లకొకసారి జరిగే ఈ మహాసభ రానున్న అయిదేళ్ల కాలానికి పార్టీకి, దేశానికి స్పష్టమైన దిశానిర్దేశం చేయడంలో కీలక భూమిక వహిస్తుంది. ఆ రీత్యా పిసిసి ఎనిమిదో మహాసభ ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతోబాటు ఈ మహాసభ కొన్ని ప్రత్యేకతలను కూడా కలిగివుంది. 1959లో బటిస్టా నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటుకు సారథ్యం వహించిన విప్లవ నేత, ఇరవయ్యో శతాబ్దంలో చరిత్రను మలుపు తిప్పిన విప్లవ యోధుడు ఫైడెల్ కాస్ట్రో లేకుండా జరిగిన తొలి మహాసభ ఇది. 1953లో మోంకాడ్ బ్యారక్‌పై సోదరుడు ఫైడెల్ కాస్ట్రోతో కలసి సాయుధ తిరుగుబాటుచేయడం ద్వారా తొలిసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిన రావుల్ కాస్ట్రో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి విరమించుకోవడం, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ బదలాయింపు చారిత్రిక తరం నుంచి కొత్త తరానికి సాఫీగా సాగిపోవడం ఈ మహాసభ మరో ప్రత్యేకత. రావుల్ కాస్ట్రో నిష్క్రమణతో క్యూబా చరిత్రలో ఒక శకం ముగిసింది. అమెరికా ప్రాపకంతో బటిస్టా సాగించిన దుర్మార్గమైన పాలనకు తెర దించి 1959లో అధికారం చేపట్టిన ఫైడెల్ కాస్ట్రో 2008లో అనారోగ్యానికి గురయ్యేంత వరకు అధ్యక్షుడిగా, క్యూబా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత రావుల్ కాస్ట్రో ఆ బాధ్యతలు చేపట్టారు. పదేళ్ల పాటు క్యూబా అధ్యక్షునిగా కొనసాగిన ఆయన వయోభారం రీత్యా 2018లో దాని నుంచి విరమించుకుని, కొత్త తరం నేత మిగుయెల్ డియాజ్ కానెల్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. కానెల్ వృత్తి రీత్యా ఎలక్ట్రికల్ ఇంజనీరు. అయినా, విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. అనతి కాలంలోనే సమర్థవంతమైన అధ్యక్షుడిగా పేరుతెచ్చుకున్నారు. చారిత్రిక తరం అందించిన స్ఫూర్తివంతమైన నాయకత్వంలో క్యూబా విద్య, ఆరోగ్య రంగాల్లో అద్భుతాలు సాధించింది. అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయంలో క్యూబాతో పోల్చితే అమెరికా వెనుకబడి ఉందనే చెప్పాలి. అమెరికా ఇతర దేశాలకు బాంబులను ఎగుమతి చేస్తే, క్యూబా తన వైద్య బృందాలను పంపి విపత్తుల్లో ఉన్న ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేసింది. క్యూబాలో సోషలిస్టు వ్యవస్థను కూల్చివేసేందుకు అమెరికా ఆర్థిక దిగ్బంధనంతో సహా అనేక కుట్రలకు పాల్పడింది. 1961లో క్యూబా విప్లవాన్ని దెబ్బతీసేందుకు 'బే ఆఫ్ పిగ్స్' ఆపరేషన్‌ను నిర్వహించగా కాస్ట్రో ప్రభుత్వం దానిని చిత్తు చేసింది. ఆ సంవత్సరమే క్యూబాలో సోషలిస్టు చార్టర్ అమలు చేస్తున్నట్లు కాస్ట్రో ప్రకటించారు. ఈ రెండు చారిత్రిక ఘట్టాల 60 వ వార్షికోత్సవాలు క్యూబా నేడు జరుపుకుంటున్నది. క్యూబా విప్లవాన్ని, సోషలిజాన్ని పరిరక్షించేందుకు కమ్యూనిస్టు పార్టీ కృతనిశ్చయంతో ఉందని నూతన నేత మిగుయెల్ డియాజ్ కానెల్ మహాసభలో చేసిన ఉద్ఘాటన పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపింది. ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్ మహమ్మారి క్యూబాపైనా పంజా విసిరింది. అమెరికా ఆర్థిక దిగ్బంధనం, లాటిన్ అమెరికాలో మితవాద శక్తులు తిరిగి తలెత్తడం వంటి పరిణామాలు క్యూబాను ఆర్థికంగా, రాజకీయంగా మరిన్ని ఇబ్బందులకు గురిచేశాయి. ఉన్న పరిమిత వనరులతోనే ప్రగతిసాధించేందుకు అవసరమైన వ్యూహాన్ని రూపొందించడం నూతన నాయకత్వ సామర్థ్యానికి ఒక పెద్ద పరీక్ష. కరోనా వల్ల ప్రధాన ఆదాయ వనరు అయిన పర్యాటక రంగం ఇప్పటికే చాలావరకు దెబ్బతినిపోయింది. పార్టీ నాయకత్వంలో అత్యధిక శాతం మంది క్యూబా విప్లవం తరువాత పుట్టినవారే. ఈ రీత్యా పార్టీ క్యాడర్‌ను సైద్ధాంతికంగా, రాజకీయంగా పటిష్టపరచుకోవాల్సిన ఆవశ్యకత వుంది. క్యూబాను అస్థిరపరిచేందుకు విచ్ఛిన్నకర శక్తులను నిరంతరం ఎగదోస్తున్న అమెరికా కుతంత్రాలపై మరింత అప్రమత్తంగా ఉండాలని మహాసభ హెచ్చరించింది. 2019లో రాజ్యాంగంలో తెచ్చిన మార్పులను అమలు చేయడంలోను, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం కొత్త తరం నాయకత్వానికి పరీక్షే. క్యూబా లక్షణాలతో కూడిన సోషలిజం నిర్మాణం పట్ల పార్టీ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ,నిరంతర అభివృద్ధిపై వారిలో విశ్వాసం కల్పించేందుకు ప్రభుత్వం, పార్టీ నిబద్ధతతో కృషి చేయాలని, స్వయం ఉపాధి, ఉత్పాదక రంగాల్లో భాగస్వామ్యం పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మహాసభ ఉద్ఘాటించింది. కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడేందుకు రూపొందిస్తున్న వ్యాక్సిన్లను వీలైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో నిరంతర శోధన ద్వారా క్యూబా ప్రజలను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నూతన నాయకత్వ భుజస్కంధాలపై ఉంది.




## వ్యాక్సిన్ వితరణ నిష్ఫలమేనా?

కరోనా మహమ్మారి మళ్ళీ విజృంభిస్తోంది. ఆ విపత్తు నియంత్రణ చర్యల దిశగా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానాలను అంతర్జాతీయ సమాజం నిశితంగా గమనిస్తోంది. ప్రపంచంలో కెల్లా ఎక్కువగా వాక్సిన్ ఉత్పత్తి చేస్తున్న మనదేశంలో ఇప్పుడు ఎక్కడా లేని విధంగా అత్యధిక కరోనా కేసులు నమోదవుతున్నాయి. 'ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత' అన్న చందంగా ఉంది మోదీ సర్కార్ వాక్సిన్ విధానం. దేశీయంగా మహమ్మారి నిర్మూలన చర్యలను విస్మరించి వాక్సిన్ మైత్రి పేర వివిధ దేశాలకు ఆ సంజీవనిని సరఫరా చేశారు. అదే సమయంలో దేశంలో ప్రజలందరికీ వాక్సిన్ ఇవ్వడం కోసం టీకా ఉత్సవాలు అంటూ మోదీ సర్కార్ ఆర్భాటం చేసింది. ఇప్పుడు ఈ రెండు చర్యలను ఇంటా బయటా అపహసిస్తున్నారు. ఇరుగుపొరుగు దేశాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాలకు వాక్సిన్ సరఫరా చేసామని నరేంద్ర మోదీ ప్రభుత్వం సగర్వంగా చాటుకున్నది. అయితే ఇంతలోనే స్వంతగడ్డపై వాక్సిన్ కొరత కారణంగా మౌనంగా తలదించుకోవల్సిన పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడింది. దేశీయంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులను సరిగ్గా పరిగణనలోకి తీసుకోకుండా, కరోనా సద్దుమణుగుతోందని విశ్వసించినందునే దేశపాలకులు నానా ఆర్భాట ప్రకటనలు చేశారు. ప్రపంచంలోకెల్లా అత్యధికంగా వాక్సిన్ ఉత్పత్తి చేస్తున్న దేశంగా, సమస్త మానవాళి ఆరోగ్య భద్రతకు ఆ సంజీవనిని అందించడానికి భారత్ కృషి చేస్తోందని ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో భారత ప్రతినిధి అయిన తెలుగు దౌత్యవేత్త కె. నాగరాజునాయుడు సగర్వంగా ప్రకటించారు. ఆయన ప్రకటనను నిఖిల ప్రపంచం స్వాగతించింది. ఐదు ఖండాలలోని అనేక దేశాల వారు భారత్ వైపు ఆశగా చూశారు. ధనిక గల్ఫ్‌దేశాలతో పాటు పేద ఆఫ్రికాదేశాలు కూడా న్యూఢిల్లీని ఒక ఆశా జ్యోతిగా చూశాయి. తమకు భారీ పరిమాణంలో వాక్సిన్లు సరఫరా చేయాలని సౌదీ అరేబియా ప్రభుత్వం తమ దేశంలోని భారతీయ రాయబారి ఔసాఫ్ సయీద్ (ఈయనా తెలుగువాడే)కు విజ్ఞప్తి చేసింది. ఇలాగే అన్ని అరబ్ దేశాలూ భారత్‌ను కరోనా వాక్సిన్ కోసం అభ్యర్థించాయి.మోదీ సర్కార్ వాక్సిన్ దౌత్యనీతి గురించి ప్రభుత్వపెద్దలు గొప్పగా చెప్పుకున్నారు. అయితే ఒక్కసారిగా పెరిగిపోయిన కరోనా కేసుల కారణంగా దేశీయ డిమాండ్ పెరగడంతో విదేశాలకు వాక్సిన్ ఎగుమతిని నిషేధించారు. బ్రిటన్ సొత్తు అయిన ఆస్ట్రాజెనికా వాక్సిన్ భారతదేశంలో కోవిషీల్డ్‌గా ప్రాచుర్యంలో ఉంది. ఒప్పందం ప్రకారం తమకు కోవిషీల్డ్ సరఫరా చేయడం లేదని బ్రిటన్ తీవ్రంగా ఆక్షేపిస్తోంది. భారత్‌లో ఆ టీకాను ఉత్పత్తి చేస్తున్న సీరం సంస్థకు ఏకంగా నోటీస్ జారీ చేసింది. త్వరలో ఆన్‌లైన్ విధానంలో జరుగనున్న బ్రిటన్, భారత ప్రధానమంత్రుల భేటీ నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించాలని భారత విదేశాంగశాఖ ప్రయత్నిస్తోంది. వాక్సిన్ ఎగుమతి విషయమై బ్రిటన్ ఆక్షేపణ కారణంగా భారత్ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా మసకబారుతుందని మన విదేశాంగ శాఖ సకాలంలో గ్రహించింది. దౌత్యాధికారుల సూచన మేరకు బ్రిటిష్, ఇతర అంతర్జాతీయ సంస్థల వాక్సిన్లను ఉత్పత్తి చేసే పుణేలోని సీరం సంస్థకు ప్రభుత్వం 3000 కోట్ల రూపాయల సహాయాన్ని అందించేందుకు పూనుకున్నది. టీకా ఉత్పత్తి పెరుగుదలతో స్థానిక అవసరాలు తీరడంతో పాటు విదేశాలకు సరఫరా మెరుగుపడనున్నది.ప్రపంచ దేశాధినేతలు తన రాజనీతిజ్ఞతను, పాలనాసమర్థతను ప్రశంసించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా అభిలషిస్తారని చెబుతారు. అయినా కరోనా వైరస్ కట్టడిలో ఆయన ప్రభుత్వ తీరుతెన్నులు అంతర్జాతీయంగా ప్రశస్తి పొందలేకపోతున్నాయి. కరోనాను పూర్తిగా నియంత్రించడంతో పాటు అందుకు అవసరమైన వాక్సిన్‌ను విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ప్రపంచానికి నరేంద్ర మోదీ నాయకత్వం ఆదర్శప్రాయంగా నిలిచిందని అధికార పక్షం నాయకులు అదే పనిగా పొగడ్తలు కురిపించారు. మరి ఇప్పుడు కరోనా రోగులకు ఆక్సిజన్ అందకపోవడమే కాక కొవిడ్‌తో మరణించిన వారి మృతదేహాలకు దహన సంస్కారాలు సకాలంలో చేయలేని దుస్థితి నెలకొని ఉంది కదా. ఈ వైపరీత్యం గురించి పాలకపక్షం వారు ఏం చెబుతారు?

# విశ్వాసం వున్న చోట విశ్లేషణ వుండదు




ప్రస్తుత భారత ప్రభుత్వానికి ఆ స్పృహ ఉన్నట్టు లేదు. ఇంతటి కరోనా తీవ్రతలో, హరిద్వార్‌లో లక్షల మంది నగంగా పాల్గొనే 'కుంభమేళా'కు ఎందుకు అనుమతించినట్టూ? లక్షల కోట్ల బ్యాంకు దోపిడీ దార్లకు రుణ మాఫీ చేసే ఈ ప్రభుత్వానికి–ఉమ్ములు, మల మూత్రాలు విసర్జిస్తూ చేసే సామూహిక స్నానాలలో 'పవిత్రత' మాత్రమే కనిపిస్తుంది కదా! మాస్కు లేకుండా రోడ్డు మీద కనిపించిన సామాన్యుడికి మాత్రం జరిమానా విధిస్తారు !

వాస్తవికత లేని కల మూరు?ల స్వర్గం లాంటిది. నిద్రపోతున్నంత వరకూ అక్కడ ఏమైనా సాధ్యమే !
– జేమ్స్ రస్సెల్ లోవెల్,
అమెరికన్ కవి, సంపాదకుడు, రాజనీతిజ్ఞుడు.

మనిషి కోతిలా ఉండే ఓ జాతిలో నుంచి పరిణామం చెందుతూ వచ్చాడంటే నమ్మంగాక నమ్మం. అదే కోతి జాతికి చెందిన హనుమంతుడనేవాడు రెక్కలు లేకుండానే అమాంతం గాల్లో ఎగిరి వెళ్ళి ఒక సంజీవనీ పర్వతాన్ని ఎత్తుకొచ్చాడంటే మాత్రం అర్ధ నిమిలిత నేత్రాలతో, భక్తి పారవశ్యంతో, భజనలు చేస్తూ నమ్ముతాం!! ఈ 'పవిత్ర భారతావని'లో పుట్టాక ఇక ఏం చేస్తాం? నమ్మక ఛస్తామా? నమ్ముతాం! నమ్ముతాం!! ''ఒకటో తరగతిలో చదివిన వాచకం, రెండో తరగతికి పనికిరాదు. మరి డెబ్బయి సంవత్సరాల క్రితం రాసిన పుస్తకం 'రాజ్యాంగం' మన దేశ అభివృద్ధికి ఎంత వరకు దోహదపడుతుందీ?'' అని ప్రశ్నించాడు ఒక దేశభక్తుడు. అవును కదా! ఎంత గొప్ప విషయం చెప్పాడూ అని మనం గుడ్లు మిటకరించేలోపు మనకు మరొక విషయం గుర్తుకొస్తుంది. అదేమిటంటే 1500 ఏళ్ల క్రితం రాసిన 'మనుధర్మ శాస్త్రం' ఇప్పటికీ పనికొస్తుందని మనువాదులు చెపుతున్నారే–విడ్డూరం? ఈ మనువాద దేశభక్తులు అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే ఒకటో తరగతి, రెండో తరగతి వాచకాల్లాగా భారత రాజ్యాంగం ఒక వాచకం కాదు. మరో విశేషమేమంటే, ఒకటో తరగతి వాచకానికున్న విలువకూడా వారి శాస్త్రానికి లేదు. పులిహారలో 'పులి' లేనట్టే, 'అచ్ఛే దిన్'లో అచ్ఛా ఎక్కడుందీ ?

ఓ స్వామిజీ తన ఫేస్‌బుక్ వాల్ మీద 'వేదాలు ఏం ఘోషిస్తున్నాయంటే..'' అని రాయడం మొదలు పెట్టాడు. అంటే టైప్ చేయడం ప్రారంభించగానే బయట కాలింగ్ బెల్ మోగింది. అతను కంగారుగా ఫోను గదిలోనే వదిలేసి, హాల్లోకి వెళ్ళాడు. అదే గదిలో ఓ మూల బాల్‌తో ఆడుకుంటున్న ఆయన మనుమడు బాల్ వదిలేసి, ఫోన్ చేతిలోకి తీసుకుని, అదీ ఇదీ నొక్కడం ప్రారంభించాడు. దానితో స్క్రీన్ మీద ''జ ఇ ను అ గు ఓ ర స హ క్ జెఫ్టిక్ జిల్ వైర హాక్ ద్రజిక్ గజా పుంజెగ్..'' అంటూ ఏవేవో అక్షరాలు టైపు అయిపోయాయి. అక్కడ జరిగింది.. అది! కానీ ఫేస్ బుక్‌లో అరగంట అవ్వక ముందే అర లక్ష లైకులు, పావులక్ష షేర్‌లు, 30కె నమస్కారాలు, 10కె సూపర్‌లు వచ్చాయి. ఇది దేశంలో సామాన్యుల మానసిక స్థితిని తెలియజేస్తోంది. ''చూశారా? స్వామిజీ వారి జ్ఞానసారం? ఆ పదాల అర్థం తెలుసుకోవాలంటే మనబోటి వారికి ఒక జీవితకాలం సరిపోదు... అని అర్థం వచ్చేట్టు వేల మంది కామెంట్స్ చేశారు. అంటే అర్థం పర్థం లేనివన్నీ మహాద్భుతాలు– అని జనం గుడ్డిగా నమ్మేస్తున్నారన్న మాట !

ఇలాగే వెనకటికి ఒకాయన ప్రతి ఉగాదికి సత్యనారాయణ వ్రతం చేసుకునేవాడు. అయితే ఆయన ఇంట్లో ఉన్న పెంపుడు పిల్లి మాటిమాటికి వ్రతం మీద కూర్చున్న యజమాని ఒళ్ళోకి వచ్చి కూర్చునేది. పూజలో అంతరాయం కలుగుతోందని ఆయన పక్కనే ఉన్న బుట్ట కిందికి పిల్లిని తోసేశాడు. హాయిగా వ్రతం చేసుకున్నాడు. ఇదంతా ఆ ఇంటి యజమాని కొడుకు గమనించాడు. ఆ మరుసటి సంవత్సరం వ్రతం చేసుకోవాల్సిన ఉగాది రోజు, కొడుకు పిల్లిని ముందే గంప కింద దాచి, తల్లిదండ్రుల పక్కన కూర్చున్నాడు. కొడుకు తెలివికి ఇంటి యజమాని సంతోషించాడు. అలా పిల్లిని గంప కింద దాచి, ఆ పక్కనే వ్రతం చేసుకోవాలని పిల్లవాడికి అర్థమైంది. అది ఆ ఇంటి సంప్రదాయమైంది. కాలం గడిచింది. యజమాని చనిపోయాడు. పిల్లీ అంతకు ముందే చనిపోయింది. ఉన్నత చదువులు చదివి ఇంటికి తిరిగి వచ్చిన కొడుక్కి సత్యనారాయణ వ్రతం చేయాల్సి వచ్చింది. పిల్లి లేనిది వ్రతం చేసుకోవడం ఎలాగా? అని ఊళ్ళో తెలిసిన వాళ్ళ ఇంట్లో ఉన్న పిల్లిని తెచ్చాడు. దాన్ని గంప కింద కప్పి పెట్టి.. ఆ పక్కనే ఇంటి సంప్రదాయాన్ని కొనసాగించాడు. అంటే ఎప్పటిలాగే వ్రతం చేసుకున్నాడు. మనకున్న సంప్రదాయాలలో చాలా వరకు ఇలాంటివే. అనాలోచితంగా అనుసరిస్తున్నవే. అసలు వ్రతాలు, నోములు నోచుకోవడం అవసరమా అనేది ఒక అంశం అయితే, పక్కనే పిల్లిని గంప కింద దాచి పెట్టి పెట్టడం మరో అంశం. చిలువలు పలువలుగా ఒక మూఢత్వానికి మరో మూఢత్వం జత కూడుతూ, సమాజమే సంప్రదాయాలనే మూఢత్వంలో కూరుకుపోయింది! ఇది ఒక ఇంట్లో ఏర్పడిన ఆచారం. ఇలాంటివి కొన్ని కొన్ని వర్గాలకు, జాతులకు పరిమితమైన మూఢచారాలు ఎన్నో ఉన్నాయి. గుడ్డిగా అనుసరిస్తున్నంత కాలం అవి కొనసాగుతాయి. ఎవరో ఒకరు పూనుకుని విశ్లేషించకపోతే వాస్తవాలు బయటపడవు.

చిలుకూరు బాలాజీ దేవాలయం పూజారి–ఆ ప్రాంగణంలో ఉన్న శివాలయం లోకి ఒక తాబేలు వచ్చినప్పుడు, సాక్షాత్తూ కూర్మావతారమే తనకు ప్రత్యక్షమైనట్టు ప్రకటించాడు. ఆ పక్కనే హిమాయత్‌సాగర్ చెరువు ఉండటం వల్ల అందులోంచి తాబేలు మెల్లగా మెల్లగా నడుచుకుంటూ వచ్చి ఉంటుందన్న ఒక చిన్న విషయం ఆ పూజారిగారికి తోచలేదు. పైగా ఆర్భాటంగా పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. భక్తులను ఆకట్టుకుని వారి మూఢత్వం మరింతగా పెంచి పోషించడంలో విజయం సాధించారు. ఇంగిత జ్ఞానం లోపించిన చోట భక్తి వర్థిల్లుతుంది! ''కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి / స్వార్థలోలురు నా భుక్తి ననుభవింత్రు / కర్మ మననేమొ దాని కక్షయేమొ / ఈశ్వరుని చేత రుజువు చేయింపవమ్మ'' అన్నారు కవి గుర్రం జాషువా. పనికొచ్చే వాస్తవమైన మాటలు మనం ఎప్పుడు మనసుకెక్కించుకున్నామనీ? ఎప్పుడు నిజానిజాలు విశ్లేషించుకున్నామనీ ?

9–13 సంవత్సరాల మధ్య గల బ్రాహ్మణ బ్రహ్మచారులు కావాలని శ్రీశైలం లోని శ్రీ దేవీ వేద విద్యాలయం ప్రకటించింది. 108 మంది వేద విద్యార్థులకు ఉచిత భోజనం, ఇతర వసతులు ఏర్పరిచామని ఆ సంస్థ ప్రకటించింది. వేదాలు అంతరించి పోతున్నాయని, 'వాటిని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత' అని ఆ సంస్థ గుర్తుచేసింది. అంతా బాగానే ఉంది. అది ప్రతి భారతీయుడి బాధ్యత అయినప్పుడు, కేవలం బ్రాహ్మణ బ్రహ్మచారులే ఎందుకు కావాలి? కేవలం అది వారి బాధ్యతే అని ప్రకటించుకుంటే సరిపోయేది. ప్రతి భారతీయుడు బ్రాహ్మణుడు కాలేడు కదా? ఇందులో మతపరంగా జనాన్ని విడదీసే కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది. అంటే ప్రతి భారతీయుడూ వేదాల్ని రక్షించే బాధ్యత నెత్తినవేసుకోవాలి. వాటిని అధ్యయనం చేసే అవకాశం మాత్రం బ్రాహ్మణ వర్గానికే ఇవ్వాలి. ఒక రకంగా నిచ్చెనమెట్ల సంస్కృతిని బతికిస్తూనే ఉండాలని – ఆ ప్రకటన పరోక్షంగా ప్రకటిస్తూ ఉంది.

మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ స్వప్నం ప్రపంచ మానవుల స్వప్నంగా ఎప్పుడు మారుతుందో తెలియదు. ఆయన ఏమన్నాడంటే.. ''నాకు ఒక స్వప్నం ఉంది. ఈ దేశం స్వేచ్ఛా సమానత్వాల ఆదర్శాలకు నిలయంగా మారుతుందని... నాకొక స్వప్నం ఉంది. బానిసల పిల్లలు, శ్వేత జాతీయుల పిల్లలు సోదర భావంతో కలిసి మెలిసి ఉంటారని నాకొక స్వప్నం ఉంది. నా నలుగురు పిల్లలు చర్మం రంగుని బట్టి కాకుండా, వ్యక్తిత్వాన్ని బట్టి గుర్తించబడతారని నాకొక స్వప్నం ఉంది!'' అని. జాతి వివక్ష మాత్రమే కాదు, ఇక్కడ భారతీయ సమాజాన్ని నిచ్చెన మెట్ల సంస్కృతి ఇంకా అనేక విధాలుగా విభజించింది. అవన్నీ సమసిపోయి, మనుషులంతా ఒక్కటే అనే గ్రహింపు రావాలి. ఇది ఏ దేవుడో సృష్టించిన ప్రపంచం కాదు. లక్షల సంవత్సరాలుగా మానవ జాతులు సాధిస్తూ వచ్చిందే. ఆధునికుడు ఇంకా ఇంకా దాన్ని ఉన్నతీకరించుకుంటున్నదే! అయితే ప్రస్తుత భారత ప్రభుత్వానికి ఆ స్పృహ ఉన్నట్టు లేదు. ఇంతటి కరోనా తీవ్రతలో, హరిద్వార్‌లో లక్షల మంది నగంగా పాల్గొనే 'కుంభమేళా'కు ఎందుకు అనుమతించినట్టూ? లక్షల కోట్ల బ్యాంకు దోపిడీ దార్లకు రుణ మాఫీ చేసే ఈ ప్రభుత్వానికి–ఉమ్ములు, మల మూత్రాలు విసర్జిస్తూ చేసే సామూహిక స్నానాలలో 'పవిత్రత' మాత్రమే కనిపిస్తుంది కదా! మాస్కు లేకుండా రోడ్డు మీద కనిపించిన సామాన్యుడికి మాత్రం జరిమానా విధిస్తారు!

## కొండగట్టులో పట్టువస్త్రాలు తలంబ్రాలు అందజేసిన దావ సురేష్



జగిత్యాల, ఏప్రిల్ 21(ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయినకొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క పంపించిన పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను జగిత్యాల జిల్లా తెరాస యూత్ అధ్యక్షుడు దావ సురేష్ ఆలయ అర్చకుల బృందానికి అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మధిర ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: మధిర ప్రభుత్వంఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కోరారు. బుధవారం మధిర సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, రైతుల వద్ద నుండి నేరుగా కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బీమా, రైతుబంధు, రైతు వేదికలు ఏర్పాటు లాంటి అనేక రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతుని రాజుని చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరావు వై.వి. అప్పారావు, కరివేద సుధాకర్ పాల్గొన్నారు.

## కాలనీవాసులు సుఖసంతోషాలతో ఉండాలి:కార్పొరేటర్



బాలపూర్:, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: కార్పొరేషన్ లోని, డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో కరోనా దరిదాపుల్లోకి రావొద్దని ప్రత్యేక పూజలతో బోద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్ ఆ దేవదేవుని వేడుకున్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కుర్మల గూడ లో 10వ డివిజన్ కార్పొరేటర్ బొద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్ ప్లవ నామ సంవత్సర పురస్కరించుకొని శ్రీరామ నవమి పర్వ దినమున శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలు గుడిలో జరుపుకునే వాళ్ళం కానీ ఈ సంవత్సర కరోనా మహమ్మారి వైరస్ పరిస్థితుల్లో ఎవరి ఇంట్లో వారి శ్రీసీతరాముల కళ్యాణ మహోత్సవాలు జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయం వల్ల ఆ దేవదేవుని ఉత్సవాలు తన నివాసంలో నీయమ నిష్ఠలతో, భక్తి శ్రద్ధలతో,ప్రత్యేక పూజతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజలందరూ, కార్పొరేషన్ ప్రజలు, ముఖ్యంగా డివిజన్ ప్రజలందరూ కరోనా మహమ్మారి వైరస్ దరిదాపు రాకుండా ఉండాలని ఆ దేవుని వేడుకొన్నారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లవేళల కలకాలం జీవించాలని ఇప్పుడున్న పరిస్థితుల్లో కాలనీవాసులకు మాస్కులు, భౌతిక దూరం పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, కీసర మేఘన భాస్కర్ రెడ్డి దంపతులు, స్థానిక కార్పొరేటర్ రోహిణి రమేష్ దంపతులు , మాజీ సర్పంచి టేకుల చిన్న మల్లారెడ్డి, ఎడ్ల శ్రీశైలం, మత్స్యకారుల సంఘం చైర్మన్ గణేష్ ముదిరాజ్, బొద్ర మధు, ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల మల్లికార్జున్, పెద్ద అంజయ్య, బొద్ర శంకరయ్య ,కే. అశోక్ గౌడ్, మత్స్యకారులకమిటీసభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్వీయ నిర్బంధమే శ్రీరామరక్షగా శ్రీ రామనవమి



మల్లాపూర్, ఏప్రిల్ 21 ప్రజాపాలన ప్రతినిధి : సత్యవాక్కు పరిపాలకుడైన శ్రీరాముని జన్మదినమైన చైత్రశుద్ధ నవమిని శ్రీరామ నవమిగా జరుపుకుంటారు. దేశ వ్యాప్తంగా కరోనా మహమ్మారి విపరీతంగా పెరుగుతున్న సమయంలో శ్రీరామ నవమి ఉత్సవాలను మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రద్దు చేశారు. వాల్గొండ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించే కళ్యాణ మహోత్సవం ఈ సారి కరోనా ప్రభావంతో భక్తులు లేకుండానే పూజారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. స్వీయ నిర్బంధమే శ్రీరామరక్ష అన్న విధంగా ప్రజలు వారి వారి ఇంట్లోనే శ్రీరామనవమి వేడుకలు జరుపుకున్నారు.

# కోవిడ్ నిబంధనాలకు లోబడి శ్రీరామ నవమి:ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 21 (ప్రజాపాలన ప్రతినిధి: జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంప్ కోదండ రామాలయం మరియు విద్యానగర్ రామాలయంలో నూతనంగా ఆలయ కమిటీల పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దరూర్ క్యాంప్ మరియు విద్యానగర్ రామాలయ ఆలయ కమిటీల ప్రమాణ స్వీకారాన్ని బుధవారం రోజున కోవిడ్ నిబంధనాలకు లోబడి పరిమిత సంఖ్యలో జరుపుకున్నారు. దేశ వ్యాప్తంగా కరోనా మహమ్మారి విజృంభిస్తుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీరామ నవమి పండుగను కోవిడ్ నిబంధనాలు పాటించి భక్తులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలయ పాలకవర్గ కమిటీలను నియమించమని పేర్కొన్నారు. ఆలయ పాలకవర్గం దాతల నుండి విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధికి భక్తులకు సరైన సౌకర్యాల నిమిత్తం కృషి చేయాలని మానవసేవయే.. మాధవసేవ.. ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో దరూర్ క్యాంప్ కోదండ రామాలయం నూతన చైర్మన్ బ్రహ్మాండబేరి నరేష్ విద్యానగర్ ఆలయ చైర్మన్ కాశెట్టి తిరుపతి ఆలయ పాలకవర్గ సభ్యులు కౌన్సిలర్లు ఒద్ది శ్రీలత రామ్మోహన్ కూసరి అనిల్ మాజీ చైర్మన్ గౌరిశెట్టి



హరీష్ కెడిసిసి జిల్లా డైరెక్టర్ రామచందర్ రావు తెరాస నాయకులు బోగ ప్రవీణ్ శరత్ రావు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా మహమ్మారి వైరస్ అంతం కావాలని ప్రత్యేక పూజలు





బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన : కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నందున్న శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకొనే లేక పోతున్నామని ఆవేదన వెలిబుచ్చన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు యాదవ్ అన్నారు. కరోనాపై రామ బాణమే వ్యాక్సిన్ ,మాస్కులు, భౌతిక దూరమే ప్రజలకు శ్రీరామ రక్ష పేర్కొన్నారు.కరోనా మహమ్మారి అంతం కావాలని ప్రత్యేక పూజలుచేశారు.మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు చెప్పారు. ఆలయ ఛైర్మన్ ఏనుగు ప్రభాకర్ రెడ్డి.. బీజేపీ నేత శ్రీరాములును సన్మానించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నందున్న శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా వైరస్ అంతం కావాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు శ్రీరాములు. భక్తులు ప్రతీ ఒక్కరూ మాస్కులు ధరించి... భౌతిక దూరం పాటిస్తూ... దైవ దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో బాగుండాలని ఆకాంక్షించారు అందెల శ్రీరాములు యాదవ్. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, లింగం యాదవ్, యెల్చల భాస్కర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి సహా బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

## సీతారాములోరి కల్యాణం కమణీయం రమణీయం నయనందకరం



గొల్లపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):?అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుకుడు ఆదర్శ పాలకుడు మర్యాద పురుషోత్తముడు పితృవాఖ్య పరిపాలకుడు ధర్మ రక్షకుడు మాత మాహాసాధ్వి శ్రీ శీతరామ సమేత కల్యాణ మహోత్సవం ప్రభుత్వ కోవిడ్19 నిబంధనలుపాటిస్తూ ఆలయకమిటీ ఛైర్మన్ ఆనంతుల భూమయ్య సువర్ణ కమిటీ సభ్యుల సారధ్య సేవలతో పరిమిత భక్తుల తో స్వామీ దేవేరుల నిత్య కైంకర్యాలు మరియు విశేష పూజలతో సంప్రదాయ సహితంగా మండలకేంద్రంలో శ్రీ శీత రామచంద్రస్వామి ఆలయంలో మరియు గ్రామాల్లోని ఆలయాలు అంగరంగ వైభవ సర్వాంగ సుందరంగా ముస్తాబై కళ్యాణకళ వసంత శోభను సంతరించుకుంది . ఆలయఅర్చకులు సత్యనారాయణచార్య సారధ్యంలో నిరాడంబరంగా వేదపండితులు స్వామీ వారి కళ్యాణం నిర్వహించారు. వివాహవిశిష్టత ను పండిత పామరులకు కళ్ళకు కట్టి నట్టినట్లు పండితుల వాఖ్యానంతో టీవీ ప్రసారాల ద్వారా భక్తులు భక్తి పారవశ్యంతో ఓలలాడినారు. అనంతరం ఆలయంలో ఆచారసహిత ప్రకారం తీర్థప్రసాదాలు వితరణచేశారు. కళ్యాణ మహోత్సవానికి ఎంపీపీ నక్కశంకర్ వైస్ ఎంపీపీ సత్యం జడ్పీటీసీ జలందర్ ఏఎమ్ సీ ఛైర్మన్ లింగారెడ్డి ప్యాక్స్ ఛైర్మన్ లు రాజా సుమన్ రావు జీవి మాధవరావు సర్పంచ్ నిశాంత్ రెడ్డి ఉప సర్పంచ్ రాజశేఖర్ తెరాస మండల పట్టణ అధ్యక్షుడు బొల్లం రమేష్ చౌటపల్లి తిరుపతి భక్తులు తదితరులు సేవలో పాల్గొన్నారు.

# శ్రీరామ భక్తులకు పులిహూరా, పానకం పంపిణీ చేసిన మారిశెట్టి



పాలేరు ఏప్రిల్ 21 ప్రజాపాలన ప్రతినిధి : నేలకొండపల్లి లో శ్రీ రామనవమి పండుగ సందర్భంగా పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలం మున్నూరు కాపు సంఘం మరియు నేలకొండపల్లి పట్టణ కమిటీ మున్నూరు కాపు సంఘం తరవున వడపప్పు పానకము భక్తులకు పంపిణీని చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నేలకొండపల్లి పొట్టిశ్రీరాములు సెంటర్లో నిర్వహించినాము. మారిశెట్టి వెంకటేశ్వరరావు పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులానికి ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తొట శ్రీను పటేల్, బాజా నాగేశ్వరరావు పటేల్,కందికొండ శ్రీను పటేల్, తోట నరసింహంరావు పటేల్,కందికొండ సత్యం పటేల్,లేపాల రాములు పటేల్, బాజా నాగభూషణం పటేల్, మిట్టపల్లి సైదులు పటేల్, మారిశెట్టి విజయదుర్గ, బాజా వనజా ఇంకా తదితరులు పాల్గొన్నారు

## కరోనా బాధితులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి:ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్21 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా బాధితులు ,అనుమానితులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హెూమియో వైద్యాధికారులకు సూచించారు. రామంతాపూర్ ప్రభుత్వ హెూమియోపతి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసొలేషన్ ,వాక్సినేషన్ ,కోవిడ్ పరీక్షల కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పరిశీలించారు .ఈ సంధర్భంగా కోవిడ్ బాధితులు ,అనుమానితుల కు ఏలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని హెూమియో వైద్యాధికారులను అయన అదేశించారు .ఆసుపత్రి సూపరింటెండెంట్ విన్నపం మేరకు రోగుల అవసరం నిమిత్తం స్వచ్ఛ టాయిలెట్ లను ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీదేవి ,చీఫ్ మెడికల్ ఆఫీసర్ జి .వేణు సుకుమార్ ,సీనియర్ మెడికల్ ఆఫీసర్ కె.మోహన్ లాల్, టీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్ ,సూరం శంకర్ ,వినీష్ రెడ్డి ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మా కాలనీలో బెల్ట్ షాపులు వద్దు



మధిర ప్రజా పాలన ప్రతినిధి : రాత్రి సమయంలో ఆకతాయిలు తో మహిళలకు ఇబ్బందిబెల్ట్ షాప్ నిర్వాహకులను నిలదీసిన సిరిపురం ఎస్సీ కాలనీ వాసులుమండల పరిధిలోని సిరిపురం గ్రామం %ా జ% కాలనీలో బెల్టుషాపులు విక్రయం వలన చదువుకునే విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని మంచిగా ఉన్నవారు కూడా చెడిపోతున్నారని రాత్రి సమయాల్లో వేళాపాళా లేకుండా బండ్లు వేసుకుని ఆకతాయిలు తిరుగుతున్నారని దీంతో భయం భయంగా నిద్రించాలి వస్తుందని ఎస్సీ కాలనీ చెందిన మహిళలు వాపోతున్నారు . ఇప్పటివరకు బెల్టు షాపు వద్దకు వెళ్లి తాగి వచ్చే వారు సైతం రాత్రివేళల్లో ఆకతాయి గా తిరుగుతున్నారని మహిళలు పేర్కొంటున్నారు .అదేమని బెల్ట్ షాప్ నిర్వాహకులను మహిళలు ప్రశ్నిస్తే మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి నేను బెల్ట్ షాప్ అమ్మేదే అంటూ ప్రశ్నిస్తుంది.కావున దయ చేసి సంబంధిత శాఖ అధికారులు ఈ బెల్ట్ షాప్ నిర్వహణపై దృష్టి సాధించి తగు చర్యలు తీసుకోవాలని కాలనీ మహిళలు పేర్కొన్నారు.

## కోవిడ్ ఉన్న తరుణంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

పరిగి, 21 ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలో గల గవర్నమెంట్ హాస్పిటల్ చుట్టుప్రక్కల మరియు మూడో వార్డు లో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ హైడ్రోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. ఈ సందర్భగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ కరోనా విజృంభన వేళ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రోజు రోజుకి కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకి రాకూడదు అని బయటకు వెళ్ళినప్పుడు మాస్కు ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల కిరణ్ కుమార్, నాయకులు గోపాల్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

### ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, ఏప్రిల్ 21 ప్రజాపాలన ప్రతినిధి : ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్ వికారాబాద్ జిల్లాను జోగులాంబ జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చారని పరిగి శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం తన నివాసం ఆవరణలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ తంగడపల్లి వెంకటేష్, శంకర్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



# కరోనా కట్టడిలో ఫెయిల్యూర్

హైదరాబాద్, ఏప్రిల్ 21,:కరోనా సెకండ్? వేవ్? కట్టడిలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది. ఎవరి ప్రాణాలకు వారే బాధ్యులు అన్నట్టుగా వ్యవహరిస్తోంది. రోజు రోజుకూ పరిస్థితులు విషమిస్తున్నాయి. వేలల్లో కేసులు, వందల్లో మరణాలు నమోదవుతున్నాయి. హాస్పిటళ్లలో బెడ్ల కోసం తిరిగి, తిరిగి అంబులెన్సుల్లోనే బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారు. బెడ్లు దొరికిన వాళ్లకు ఆక్సిజన్, రెమ్డెసివిర్? ఇంజక్షన్లు దొరకడం లేదు. వాటి కోసం పేషెంట్ల బంధువులు మెడికల్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. అసలే తక్కువ స్టాక్ ఉండగా, ఆ కొద్ది మొత్తాన్ని కూడా ఏజెన్సీలు, ఫార్మా కంపెనీలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నాయి. ధరలు అమాంతం పెంచేసి లక్షలు వెచ్చించినోళ్లకే అమ్ముతున్నాయి. టెస్టుల కోసం, వ్యాక్సిన్ల కోసం హాస్పిటళ్ల వద్ద వందల మంది ఉదయం 8 గంటల నుంచే క్యూ కడుతున్నారు. సోమవారం వ్యాక్సినేషన్ కూడా ఆగిపోయింది. ఇవేవీ పట్టనట్టుగానే సర్కార్ వ్యవహరిస్తోంది. కరోనా కట్టడికి అన్ని ఏర్పాట్లు చేశామని ఆఫీసర్లతో ప్రకటనలు చేయించడం తప్ప, ప్రజలకు భరోసా కల్పించడం లేదని, ఎన్నికలపైనే ఫోకస్? పెట్టిందన్న విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో కరోనా వ్యాక్సిన్ షార్టేజ్ ఏర్పడింది. సోమవారం చాలా సెంటర్లలో సెకండ్ డోసు వాళ్లకే వ్యాక్సిన్ ఇచ్చారు. ఫస్ట్ డోసు కోసం వచ్చినవాళ్లను, వ్యాక్సిన్ లేదని చెప్పి వెనక్కి పంపించారు. ఇప్పటివరకూ మన రాష్ట్రానికి 34 లక్షల డోసులను కేంద్ర ప్రభుత్వం పంపించింది. ఇందులో సుమారు 32 లక్షల డోసులను వాడారు. ఇంకో రెండు లక్షల డోసులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వీటిని సెకండ్ డోసు వేయడానికి వాడుతున్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మొదటి నుంచి మన దగ్గర చాలా నెమ్మదిగా వ్యాక్సినేషన్ జరిగింది. వ్యాక్సినేషన్ స్పీడప్ చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్రం సూచించినా మనవాళ్లు పెద్దగా పట్టించుకోలేదు. ఆయా రాష్ట్రాల్లో వ్యాక్సినేషన్ వేగానికి తగ్గట్టే, కేంద్ర ప్రభుత్వం డోసులు కేటాయిస్తూ వచ్చింది. ఇతర రాష్ట్రాల్లో రోజూ లక్షల మందికి వ్యాక్సిన్ వేస్తుంటే, మన దగ్గర మాత్రం రోజూ 30 వేల మందికి కూడా వేయలేదు. సెకండ్ వేవ్ స్టార్ట్ అయ్యాక ప్రజలే వ్యాక్సిన్? కోసం క్యూ కట్టడం మొదలు పెట్టారు. దీంతో సెంటర్ల పెంచక తప్పలేదు. ముందు నుంచే స్పీడప్ చేసి ఉంటే మన దగ్గర ఇప్పటికే కనీసం 50 లక్షల మందికి వ్యాక్సినేషన్ అయిపోయి ఉండేది. ఇప్పుడు దేశమంతా వ్యాక్సినేషన్‌కు డిమాండ్ పెరగడంతో షార్టేజ్ ఏర్పడింది. కరోనా కేసులు పెరుగుతున్నకొద్దీ హాస్పిటలైజ్డ్ పేషెంట్ల సంఖ్య కూడా ఎక్కువవుతోంది. కార్పొరేట్ హాస్పిటళ్లలోని ఆక్సిజన్, ఐసీయూ, జనరల్ బెడ్లు అన్నీ నిండిపోయాయి. చిన్న, మధ్యస్థాయి హాస్పిటళ్లలో వేల సంఖ్యలో ఆక్సిజన్, ఐసీయూ బెడ్లు ఉన్నట్టు సర్కార్ చెబుతోంది. కానీ, వీటిని ఉపయోగించుకునేలా ప్రజలను ప్రోత్సహించడం లేదు. బెడ్లు దొరక్క ఇబ్బంది పడుతున్నవాళ్లకు కనీస సాయం చేయడం లేదు. ఒక హెల్ప్‌లైన్ నంబర్ పెట్టి ఆక్సిజన్, ఐసీయూ బెడ్లు ఎక్కడున్నయో, పేషెంట్ కండీషన్‌ను బట్టి ఎక్కడికి వెళ్తే బాగుంటుందో చెప్పే ప్రయత్నమేదీ జరగడం లేదు. బెడ్లు, అందులో ఉన్న పేషెంట్ల వివరాలను ప్రతి 4 గంటలకొకసారి హెల్త్ డిపార్ట్‌మెంట్ పోర్టల్‌లో ప్రైవేట్, గవర్నమెంట్ హాస్పిటల్స్ అప్‌డేట్ చేస్తున్నాయి. కనీసం ఈ లైవ్ డ్యాష్ బోర్డును కూడా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తేవడం లేదు. కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటళ్లలో ఫీజుల దోపిడీని అడ్డుకోవడంలో సర్కార్ కంప్లీట్‌గా ఫెయిల్ అయింది. ప్రస్తుతం 13,701 మంది కరోనా ట్రీట్?మెంట్? తీసుకుంటుండగా, ఇందులో 10,214 మంది ప్రైవేట్ హాస్పిటళ్లలో ఉన్నారు. వీళ్లందరూ గవర్నమెంట్ హాస్పిటళ్లకు వస్తే తట్టుకునే శక్తి సర్కార్‌కు లేదు. ఇందుకు తగ్గట్టు స్టాఫ్ లేరు. పది వేల నర్సింగ్ స్టాఫ్ కొరత ఉంది. గాంధీ, టిమ్స్ హాస్పిటళ్లలో పేషెంట్ల సంఖ్య 600 దాటింది. ఇప్పుడు ఉన్నవాళ్లను మేనేజ్ చేయలేకనే అక్కడి స్టాఫ్ ఇబ్బందులు పడుతున్నారు. తమ దగ్గరకు డాక్టర్లు, నర్సులు వస్తలేరని, తమను పట్టించుకుంటలేరని పేషెంట్లు ఆందోళన చెందుతున్నారు. ఎంతమందికని సేవ చేస్తామని నర్సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉంటాయని తెలిసే పేషెంట్లు ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళ్లడానికి మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు హాస్పిటళ్లు ఇష్టారీతిగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ దోపిడీని ప్రభుత్వం అడ్డుకోవడం లేదు. దోపిడీకి పాల్పడుతున్న ఒక్క హాస్పిటల్‌పై కూడా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. రెమ్డెసివిర్? తరహాలోనే ఆక్సిజన్ కూడా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు. రూ. 500 విలువ చేసే ఆక్సిజన్? సిలిండర్‌ను రూ. 2 వేలకు అమ్ముతున్నారు. చాలా హాస్పిటళ్లలో ఆక్సిజన్ అయిపోయింది. డీలర్ల నుంచి సప్లయ్? లేకపోవడంతో పేషెంట్లను చేర్చుకునేందుకు చిన్న హాస్పిటళ్లు వెనకడుగు వేస్తున్నాయి. కొన్ని హాస్పిటళ్లు ఇప్పటికే తమ దగ్గర ఉన్న పేషెంట్లను కూడా వేరే హాస్పిటళ్లకు వెళ్లిపోవాలని సూచిస్తున్నాయి. అంతటా ఇదే దుస్థితి ఉండడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక పేషెంట్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అంబులెన్స్‌లలో తిరిగి తిరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం ఆక్సిజన్ పంపిణీ మొత్తం కేంద్ర సర్కార్ పరిధిలో ఉంది. ఆయా రాష్ట్రాల్లో పరిస్థితులను బట్టి అవసరమైన మేర అన్ని రాష్ట్రాలకూ కేటాయిస్తున్నారు. మన రాష్ట్రంలో వాస్తవ పరిస్థితిని కేంద్రానికి చెప్పకుండా, చాలా తక్కువ కేసులు.. తక్కువ మరణాలు చూపిస్తున్నారు. హాస్పిటళ్లలో ఇన్‌పేషెంట్ల సంఖ్యను కూడా అలాగే తగ్గించి చూపిస్తున్నారు. దీంతో మనకు అవసరమైన దాని కంటే తక్కువ మందులు, తక్కువ ఆక్సిజన్ వస్తోంది. నాలుగైదు రోజుల్లో చాలా హాస్పిటళ్లలో ఆక్సిజన్ ఖాళీ అయిపోయి, వందల మంది పేషెంట్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఉంది

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత:ఎస్సై దేవం బోట్ల రాజు



పరిగి ,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజకవర్గం, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుబడిన సంఘటన దోమ మండల కేంద్రంలో బుధవారం చోటు చసుకుంది. స్టేషన్ హౌస్ అధికారి దేవంబోట్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం మల్లెపల్లి గ్రామానికి చెందిన జోగు నర్సిములు తండ్రి అడివప్ప 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మల్లెపల్లి గ్రామం నుండి ముదేలికి అక్రమంగా టాటా ఏసీ వాహనంలో తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న ఏఎస్ఐ సంగమేశ్వర్ దాదాపూర్ గ్రామ సమీపంలో వాహనాన్ని పట్టుకున్నారు. ఎస్సై రాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు కరోనా మహమ్మారి కట్టడి కాలంలో ప్రజలకు అన్నిరకాల నిబంధనలతో కూడిన సౌకర్యాలు, సదుపాయాలలో భాగంగా రూపాయి కిలో బియ్యం ప్రతి కార్డు దారుకు అందిస్తుంది. అట్టి బియ్యాన్ని దళారీ దారులు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంగించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని దోమ ఎస్సై రాజు హెచ్చరించారు.వాహనం పై ఆదేవిధంగా జోగు నర్సిములుపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు





మధిర, ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:మధిర రామాలయంశ్రీరామనవమిని పురస్కరించుకుని మధిర లో ఉన్న అన్ని రామాలయాలలో అత్యంత వైభవంగా రాములోరి కళ్యాణం జరిపినారు మధిర రామాలయంలో కోవిడ్ నిబంధనలను పాటిస్తూ రామాలయ అధ్యక్షులు దొడ్డ మురళి మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో మరియు జిలుగు మాడు రామాలయంలో కోమటి డి రంగారావు కుమారులు కోమటిడి శ్రీనివాసరావు దంపతులు ఆధ్వర్యంలో అలాగే స్టేషన్ దగ్గర రామాలయంలో ఘనంగా జరిపించిన శ్రీ సీతారాముల కల్యాణం అదేవిధంగా మండలంలో అన్ని గ్రామాలలో దెందుకూరు ఇల్లందులో పాడు దేశినేని పాలెం మాటూరు, మర్లపాడు, నాగవరప్పాడు, ఆత్కూరు, అల్లినగరం, మడుపల్లి ఎంతో వైభవంగా సీతారాముల కల్యాణం ప్రజలు తిలకించి చూడటానికి వచ్చిన ప్రజలు కనువిందుగా చూసి తరించారు ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు మరియు టి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని ఈ కల్యాణానికి వచ్చిన ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో మధిర రామాలయం కమిటీ వేములపల్లి విశ్వనాథన్, రామకృష్ణ, వలిశెట్టి శ్రీనివాసరావు, బాణాల శంకరాచారి, జానకి, కొటారి రాఘవరావు, పుతుంబక కృష్ణ ప్రసాద్, మేడిశెట్టి లీలావతి, ఎర్ర నాగేశ్వరరావు, కోట వెంకట కృష్ణ, విజయశాంతి తదితర భక్తులు పాల్గొన్నారు

## కరోనా మహమ్మారి నుంచి దేశ ప్రజలు త్వరగా కోలుకోవాలి:

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఇందిరారెడ్డి ఆల్విన్ కాలనీ దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆ సీతా రామ చంద్రుల కరుణా కటాక్షాలు, ఆశీస్సులు రాష్ట్ర, దేశ ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని, యావత్ ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి నుంచి త్వరగా దేశ ప్రజలను ప్రధానంగా మన రాష్ట్రానికి విముక్తి కలగాలని ఆ శ్రీరామ్ చంద్రుడిని మనసారా కోరుకుంటున్నాని అన్నారు. రాష్ట్రంలో దేశంలో రోజు రోజుకు కరోనా కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అవసరం ఉంటె తప్ప బయటికి వెళ్ళవద్దు ఒకవేళ వెళ్లిన తప్పనిసరిగా మాస్క్ ధరించి భౌతిక దూరం పాటించాలని అయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్‌పై అవగాహన



మధిర,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి: మహాదేవపురం గ్రామంలో పోలీస్ శాఖ వారు కరోనా వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్ ఐ ఉదయ్ కుమార్ గారు ప్రజల్లో కరోనా విషయం లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ చేయించుకోవలసిదిగా సూచించారు ఈ కార్యక్రమంలో తులసి రామ్ గారు ఆజాద్ యూత్ ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ మల్లికార్జున కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కరోనాతో సీనియర్ జర్నలిస్ట్ మృతి



సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :సిద్దిపేట జిల్లాలో ప్రజలందరికీ చిరపరచితుడు,రాజకీయ నాయకులకు,ప్రజాసంఘాలకు,పోలీసులు సైతం ముద్దుగా నాగన్న అని పిలుచుకునే ఈనాడు సిద్దిపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చింత నాగరాజు కరోనా తో మృతి చెందడం అందరినీ కలచివేసింది. వయసు రీత్యా చిన్నవాడైన మిగతా రిపోర్టర్ లకు ప్రతీ విషయంలో సపోర్ట్ గా నిలిచేవాడని విలేకరులందరూ కన్నీటి పర్యంతం అవడమే ఆయన మిగతా రిపోర్టర్ లతో ఎంత స్నేహాభావంగా ఉంటాడో తెలియజేస్తుంది.గత రెండు దశాబ్దాలుగా తన పత్రికలో అద్భుతమైన ఆర్టికల్ లతో తనకు ఆత్మీయుడుగా మారాడని మంత్రి హరీష్ రావు సైతం కన్నీటి పర్యంతం మవడం ఈనాడు నాగన్న మంచితనాన్ని తెలియజేస్తుంది.సిద్దిపేటలో దాదాపుగా 20 సంవత్సరాలు గా ఒకే పత్రికలో పనిచేస్తూ ప్రతీ సిద్దిపేట వాసులకు ఎదో ఒకరకంగా సహాయసహకారాలు అందించిన ఈనాడు రిపోర్టర్ నాగరాజు పేరు సిద్దిపేట జర్నలిస్టుల లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఈనాడు నాగన్న ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిద్దాం.

## తేనలొలుకు తెలుగు పలుకుల కంఠావధాని శ్రీ గడ్డం సూర్యనారాయణగారి మృతి తీరని లోటు

**డాక్టర్ వాసిరెడ్డి రామ నాదంతెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు**

మధిర,ఏప్రిల్ 21, ప్రజాపాలన ప్రతినిధి:బహుముఖ ప్రజ్ఞాశాలి ,తెలుగు భాష మీద ప్రగాఢ అభిమానం పట్టుకలిగినవయోవృద్దులు(98), గాయకుడు,రంగస్థల నటుడు, నందమూరి తారకరామారావుగారిని వెండితెర ఇలావేల్పుగా ను,కారణ జన్మడుగాను పరిగణించి అనుంగు అభిమానిగావుండి ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశాన్ని తెలుగుదేశం స్థాపనను స్వాగతించి అండగావున్న మధిర మండలం మాటూరిపేట మాజీ సర్పంచ్ శ్రీ గడ్డం సూర్యనారాయణగారి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సీనియర్ నాయకులు మాదాల రామారావు గారు కళాకారుడు కుటుంబ కృష్ణ ప్రసాద్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు గా బ్రెడ్ టీవీ రెడ్డి ఇ జిల్లా సిపిఎం పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ రావూరి శీను గాబ్రియల్ రాజశేఖర్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన కళాకారులు మధిర మండల (గ్రామీణ)తెలుగుదేశం అధ్యక్షుడు మార్నీడు పుల్లరావు, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి మైనీడి జగన్మోహన్ రావు మధిర మండల టీడీపీ కార్యదర్శి మాదాల నరసింహారావు నాయకులు గడ్డం రమేష్ గడ్డం మల్లిఖార్జునరావు తదితరులు స్వరగస్తులైన సూర్యనారాయణ గారి సతీమణి శ్రీమతి గడ్డం అన్నపునమ్మగారిని ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేసారు



## ఆ దేవ దేవుని కృపా ఎల్లవేళలా ఉండాలి: మేయర్

బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన :శ్రీ రామ నవమి పర్వదిన సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవలో పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన సీతా రాముల వారి కల్యాణంలో కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొని, శ్రీరామ నవమి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు, మేయర్ మాట్లాడుతూ... గత సంవత్సరం నుండి ప్రజలను కరోనా మహమ్మారి వైరస్ చిక్కుల్లో చిక్కుకొని చింతిస్తున్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటూ, ఆ దేవదేవుని యావత్ తెలంగాణ ప్రజలందరూ ముఖ్యంగా కార్పొరేషన్ ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ, మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ,కరోనా మహమ్మారినీ తరిమికొడదాం. ఈ శ్రీ సీతా రాముల దేవుని కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సామల ప్రవీణ్, ఆంజనేయ చారి, జి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, సి తిరుపతి రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |

## పళని స్వామి సక్సెస్ రేటు బానే ఉంటుంది...



చెన్నై, ఏప్రిల్ 21, :పళనిస్వామి ప్రస్తుతం తమిళనాడు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకూ ఆయన ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతారు. పోలింగ్ తర్వాత వస్తున్న విశ్లేషణల ప్రకారం అన్నాడీఎంకే ఈసారి అధికారంలోకి రావడం కష్టమే. తమిళనాడు వ్యాప్తంగా ప్రజలు డీఎంకే వైపు మొగ్గు చూపారంటున్నారు. సినిమా తారల నుంచి సామాన్యుల వరకూ ఈసారి డీఎంకేకు ఒక్క చాన్స్ ఇవ్వాలని భావించడంతో పళనిస్వామి పక్కకు తప్పుకోవడం అనివార్యమని ఆ పార్టీ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. పళనిస్వామి కింది స్థాయి నుంచి వచ్చిన నేత. జయలలిత మెప్పు పొంది ఆయన పదవులు పొందారు. జయలలితకు నమ్మకమైన నేతగా గుర్తింపు పొందారు. అదే సమయంలో కీలకంగా ఉన్న శశికళ పట్ల సయితం పళనిస్వామి భక్తి శ్రద్ధలు కనపర్చారు. దాని ఫలితమే పన్నీర్ సెల్వం స్థానంలో పళనిస్వామి ముఖ్యమంత్రి కాగలిగారు. అయితే పళనిస్వామి తాను ఫెయిల్యూర్ ముఖ్యమంత్రిని కాదని నిరూపించుకోగలిగారు. నాలుగేళ్ల పాటు తమిళనాడు ముఖ్యమంత్రిగా ఆయన కనపర్చిన పనితీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. కరోనా కష్ట సమయంలోనూ పళనిస్వామి తమిళనాడు ప్రజలకు అండగా నిలిచారు. కేసులు తీవ్రత ఎక్కువవుతున్న సమయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని కరోనాను కొంత మేరకు నివారించగలిగారు. ఇక నాలుగేళ్లలో తమిళనాడులో అభివృద్ధి కూడా జరిగింది. అదే సమయంలో సంక్షేమాన్ని కూడా ఎ ళ ని ఎ ా ్వ వి ం విస్మరించలేదు. జయలలిత ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని పళనిస్వామి అమలుపర్చారు. పెద్దగా అవినీతి ఆరోపణలను కూడా పళనిస్వామి ఎదుర్కొనక పోవడం ఈ సందర్భంగా గమనార్హం. అయితే డీఎంకే పై ఉన్న సానుభూతి, పళనిస్వామి బీజేపీతో జట్టుకట్టడం వంటి అంశాలు అన్నాడీఎంకే విజయానికి అవరోధాలుగా మారాయన్నది ఎన్నికల అనంతరం విన్పిస్తున్న విశ్లేషణ. అయితే విజయం సాధించకపోయినా తమిళనాడు రాజకీయాల్లో పళని మాత్రం మర్చిపోలేని క్యారెక్టరే.

## షర్మిలకు తెలంగాణలో స్పేస్ ఉందా..?



హైదరాబాద్, ఏప్రిల్ 21,:తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే చర్చగా మారిన షర్మిల పార్టీ, ముందు ముందు ఎలా ఉండనుందనేది పొలిటికల్ సర్కిల్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. షర్మిల రాజకీయాలకు కొత్త కాదు. అవగాహన లేని నేత కూడా కాదు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబంలో పుట్టింది. తాత, తండ్రి, అన్న ఎటు చూసినా రాజకీయాలే. తాను కూడా స్వయంగా గత ఎన్నికల ముందు ఏపీలో క్రియాశీలక పాత్ర పోషించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా ఆమె ఫోకస్ కాలేదు. కానీ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆమె ఎంట్రీ కాస్త ఆశ్చర్యం కలిగిస్తుంది. తెలంగాణలో రాజశేఖరరెడ్డి, జగన్ అభిమానులు పెద్ద ఎత్తున ఉండటంతో పాటు..సామాజిక సమీకరణాల అంశం కూడా తనకు అనుకూలంగా ఉంటుందని షర్మిల అంచనా వేసుకుంటూ ఉంచొచ్చు. దానికి తగ్గట్టుగానే ఖమ్మం సభ జరిగిన తీరు ఉత్సాహాన్ని ఇచ్చి ఉండొచ్చు. కానీ ఇవేవీ ఓ రాజకీయ పార్టీ మనుగడకు పూర్తి సంకేతాలు అనుకోలేము. మీ రాజన్న బిడ్డను వచ్చాను, రాజన్న రాజ్యం తెస్తాను అంటూ వైఎస్ షర్మిల తెలంగాణా జనాల్లోకి వస్తున్నప్పుడు ఇక్కడి సమాజంలో వచ్చే కదలిక ఎంత అనేదే కీలకం. వైఎస్ బిడ్డగా షర్మిలకు తెలంగాణాలో ఆమెకు బ్రహ్మరథం పడతారనేది ఆమె వైపున్న అంచనా కావచ్చు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత నుంచి వైఎస్ పేరు ఈ ప్రాంతంలో పెద్దగా వినిపించని పరిస్థితి ఉంది. తెలంగాణలో ఇప్పుడు పొలిటికల్ వాక్యూమ్ లేదు. ఇక్కడ రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి. వాటిలో ఒక పార్టీ బిజెపి కేంద్రంలో అధికారంలో ఉంది. మరో పార్టీ కాంగ్రెస్‌ని తెలంగాణ నుంచి విడదీసి చూడలేం. ఇక ప్రాంతీయ పార్టీగా టీఆర్ఎస్ అత్యంత బలమైన రాజకీయ శక్తి. ఉద్యమ పార్టీగా పుట్టి అధికారాన్ని చేజిక్కించుకున్న టీఆర్ఎస్ ఇవాళ ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. రెండు జాతీయ పార్టీలకు ధీటుగా జవాబు ఇస్తోంది. ఇటువంటి సమయంలో కాలుపెట్టడానికి మరో ప్రాంతీయ పార్టీకి తెలంగాణలో చోటు ఎక్కడుంది..ఇప్పుడు షర్మిల పార్టీ కూడా వస్తే? రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో 4 పార్టీలు ఓట్లు పంచుకోవలసి వస్తుంది. పైగా ఇక్కడ షర్మిల ఒంటరి పోరు చేయాల్సి ఉంటుంది. షర్మిల బిజెపితో కలవలేదు. అక్కడ ఆమెకు మత పరమైన వైరుధ్యం వస్తుంది. టీఆర్ఎస్ ఆమెను కలుపుకోదు. మొదటి నుంచి ఆ పార్టీ పైనే ఎదురుదాడి చేస్తుంది షర్మిల. జాతీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని టీఆర్ఎస్ కాంగ్రెస్ లు తెలంగాణలో కలవవచ్చునేమో తప్ప, షర్మిలకు వాళ్లు చోటివ్వరు. ఇక సీపీఐ, సీపీఎంలు కూడా అయితే కాంగ్రెస్ తో వెళ్తాయి లేదంటే టీఆర్ఎస్ తో వెళ్తాయి తప్ప షర్మిలతో వామపక్షాల కలిసి వెళ్లడం కష్టమే. దళిత శక్తులు మొత్తం షర్మిలతో కలిసి వస్తాయని కూడా చెప్పలేం. టీఆర్ఎస్,కాంగ్రెస్ లకు కూడా దళిత ఓటుబ్యాంకు బలంగా ఉంది. ఇక తెలంగాణలో క్రిస్టియన్ల ప్రభావం అంతంత మాత్రమే. ఆంధ్రాతో పోలిస్తే, క్రిస్టియన్ మైనారిటీల ప్రభావం చాలా తక్కువ. ముస్లింలు, ఎంఐఎంతో పాటు టీఆర్ఎస్ తో ఉన్నారు. మహా అయితే క్రిస్టియన్లలో కొద్దిశాతం షర్మిల వైపు మొగ్గు చూపవచ్చు. ఇక రెడ్ల విషయానికి వస్తే టీఆర్ఎస్, కాంగ్రెస్ తోనే ఎక్కువ మంది రెడ్లు పయనిస్తున్నారు. ఈ రెండు పార్టీలని వదులుకుని రెడ్లు షర్మిల వైపు వస్తారా అన్నది అనుమానమే. షర్మిల ఆశించిన స్థాయిలో రెడ్లు ఆమె వైపు మొగ్గుచూపడం కష్టమే. ఆమెను కేవలం ఓట్లు చీల్చే నేతగా చూస్తారా..లేకపోతే రాజన్న రాజ్యం తేగలిగే సత్తా ఉన్న నేతగా పరిగణిస్తారా అనేది చూడాలి. షర్మిల రాకతో ఇప్పుడు తెలంగాణలో చతుర్ముఖ పోటీ ఏర్పడింది. ఇది అధికార టీఆర్ఎస్ కే అనుకూలంగా మారనుంది.

## యాక్టివ్ పాలిటిక్స్ లోకి చిన్నమ్మ



చెన్నై, ఏప్రిల్ 21, :తమిళనాడు రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ కావాలని శశికళ భావిస్తున్నారు. ఈ మేరకు తన అనుచరులకు సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. తాను రాజకీయ సన్యాసం చేస్తున్నట్లు ప్రకటించినా తనపై కక్ష సాధింపు చర్యలు ఆగకపోవడంతో శశికళ తిరిగి పాలిటిక్స్ లో యాక్టివ్ కావాలని నిర్ణయించుకున్నారు. జైలు నుంచి విడుదలయ్యాక శశకళ అకస్మాత్తుగా తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజకీయాల నుంచి వైదొలిగినా శశికళ అన్నాడీఎంకే కు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీంతో ఆమె అన్నాడీఎంకేను వదులుకోవడానికి ఇష్టపడటం లేదని అర్ధమయింది. మే 2వ తేదీ తర్వాత శశికళ తన రాజకీయ భవిష్యత్ ను ప్రకటించే అవకాశముందం టున్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో అన్నాడీఎంకే అధికారంలోకి రావడం కష్టమే. పవర్ లోకి రాకపోతే పళనిస్వామి, పన్నీర్ సెల్వంల నాయకత్వంపై క్యాడర్ లోనూ, నేతల్లోనూ అనుమానం బయలుదేరుతుంది. అనుమానా లను తనకు అనుకూలంగా మలచుకోవడానికి ప్రయత్నించాలని శశికళ డిసైడ్ అయ్యారు. అన్నాడీఎంకే ను తిరిగి తన అధీనంలోకి తెచ్చుకునేందుకు కూడా శశికళ ప్రయత్నాలు మొదలు పెడతారంటున్నారు. బీజేపీ కూడా శశికళకు మద్దతిచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. పళనిస్వామి, పన్నీర్ సెల్వంల మధ్య సయోధ్య కుదర్చిని బీజేపీ శశికళ రాకను కూడా స్వాగతించింది. కానీ పళనిస్వామి అంగీకరించకపోవడంతో బీజేపీ పెద్దల సూచనల మేరకే ఆమె రాజకీయాల నుంచి వైదొలిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల వేళ తన ఓటును తొలగించడం వెనక కూడా పళని స్వామి హస్తం ఉందని శశికళ వర్గీయులు ఆరోపిస్తున్నారు. కావాలనే తన పేరును ఓటర్ల జాబితా నుంచి తొలగించారని శశికళ కసితో రగిలిపోతున్నారు. ఈ పరిణామం తర్వాతనే శశికళ ఆలోచనలో మార్పు వచ్చిందంటు న్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ముఖ్యులతో శశికళ సమావేశం కావడంతో ఈ ప్రచారానికి మరింత బలం చేకూరినట్లయింది. మొత్తం మీద శశికళ అన్నాడీఎంకే అధినేత్రిగా మారేందుకు సిద్ధమవుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## కరోనా సింప్టమ్స్ మారుతున్నాయ్



ముంబై, ఏప్రిల్ 21,:నదేశంలో కరోనా ఫస్ట్ వేవ్ తో పోలిస్తే ప్రస్తుత సెకండ్ వేవ్ లో సింప్టమ్స్ తీరు వేరుగా ఉందని సోమవారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరాం భార్గవ చెప్పారు. ఫస్ట్ వేవ్ కు, సెకండ్ వేవ్ కు సింప్టమ్స్ విషయంలో స్పష్టమైన మార్పు కన్పిస్తోందన్నారు. ఫస్ట్ వేవ్ లో కరోనా బారిన పడినవారికి జ్వరం, పొడి దగ్గు, బాడీ పెయిన్స్, కీళ్ల నొప్పులు, అలసట, వాసన తెలియకపోవడం, గొంతు నొప్పి, శ్వాస ఇబ్బంది వంటి సింప్టమ్స్ ఎక్కువగా కన్పించాయని, ఇప్పుడు శ్వాస ఇబ్బందే బాగా కన్పిస్తోందన్నారు. దీనివల్ల సెకండ్ వేవ్ లో కరోనా పేషెంట్లకు ఆక్సిజన్ అవసరం విపరీతంగా పెరిగిందని తెలిపారు. ఫస్ట్ వేవ్ కు, ఇప్పటికి డెత్ రేట్ లో పెద్దగా మార్పు లేదన్నారు. రాష్ట్రాల్లో హాస్పిటళ్లలో చేరిన 10 వేల మంది కరోనా పేషెంట్ల డేటా ఆధారంగా ఈ అంచనా వేశామన్నారు. సెకండ్ వేవ్ లో కేసుల పెరుగుదలకు డబుల్ మ్యుటెంట్ కరోనానే కారణమా? అన్నది ఇంకా నిర్ధారణ కాలేదన్నారు.ఫస్ట్ వేవ్ లో 0 నుంచి 19 ఏళ్ల మధ్య వారిలో ఇన్ఫెక్షన్ రేటు 5.8 శాతం ఉండగా, ఇప్పుడు 4.2 శాతం ఉందని బలరాం భార్గవ చెప్పారు. 20 నుంచి 40 ఏళ్ల ఏజ్ గ్రూపులో ఇన్ఫెక్షన్ రేటు అప్పుడు 25 శాతం ఉండగా, ఇప్పుడు కొంచెం తక్కువగా 23 శాతం ఉందన్నారు. రెండు వేవ్స్ లోనూ కరోనా బారిన పడినవారిలో 40 ఏళ్లకు పైబడినవాళ్లే 70 శాతం ఉన్నారని తెలిపారు. ఫస్ట్ వేవ్ లో యావరేజ్ గా 50 ఏండ్ల వారికి కరోనా బాగా సోకిందని, సెకండ్ వేవ్ లోనూ యావరేజ్ గా 49 ఏండ్ల వయసు వారికి ఎక్కువగా వ్యాపిస్తోందన్నారు. ప్రస్తుత వేవ్ లోనూ వృద్ధులకు ప్రమాదం ఎక్కువే ఉందన్నారు. ప్రస్తుతం అసింప్టమాటిక్, స్వల్ప అనారోగ్యం బారిన పడిన కరోనా పేషెంట్లు ఇంటి వద్దే జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని చెప్పారు. ఆర్టీ పీసీఆర్ పద్ధతి బెస్ట్ అని, దీనితో ఎలాంటి కరోనా మ్యుటెంట్ ను అయినా కచ్చితంగా గుర్తించొచ్చని స్పష్టం చేశారు. అయితే కరోనాపై పోరాటంలో ప్రజలు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని, తగిన జాగ్రత్తలు పాటించడం లేదని అభిప్రాయపడ్డారు.

# ప్రైవేట్ పై నిఘా... తప్పనిసరి..!



ఒకవైపు ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తుంటే మరోవైపు వైద్యరంగంలో యథేచ్ఛగా దోపిడీ సాగుతోంది. కరోనా తొలిదశలో ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే చికిత్స అందించాయి. క్రమేపీ ప్రయివేటు వైద్యాన్ని అనుమతించారు. రోగి ఆర్థిక స్తోమతను అనుసరించి లక్షల రూపాయల్లోనే దండుకున్నారు. అనేక అవకతవకలు, అక్రమాలు, చికిత్సల పరంగా లోపాలు సైతం చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ ప్రజలు సహించారు. వైద్యం అంటే విశ్వాసం. తమకు ఏరకమైన వైద్యం అందుతుందో తెలియదు. ఎందుకు స్థాయిని మించి స్టెరాయిడ్స్ ఎక్కిస్తున్నారో సామాన్యునికి అర్థం కాదు. అయినప్పటికీ వేరే గత్యంతరం లేక భరించాల్సి వచ్చింది. ప్రభుత్వాలకు బోలెడంత అనుభవం వచ్చింది. ప్రజలకూ కరోనా తో సహజీవనం తెలిసొచ్చింది. రెండో దశలో ఇప్పుడు కరోనా విరుచుకు పడుతోంది. ప్రజల ఆర్థిక స్థితిగతులు మరింతగా చితికిపోయి ఉన్నాయి. ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీ ఏ తీరుగా సాగుతుందో ప్రభుత్వానికీ స్పష్టంగా తెలుసు. అయినా నిరోధక చర్యలు లోపించాయి. ఫలితంగా గతంలో కంటే ఈ విడత మరింతగా రోగుల దోపిడీ సాగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటిని నియంత్రించేందుకు చట్టపరమైన చర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోకపోవడం విషాదం. నామమాత్రపు హెచ్చరికలే తప్ప ఆసుపత్రులను తనిఖీలు చేసి, రోగులకు వేస్తున్న బిల్లులపై నిఘా పెట్టడం లేదు. కరోనాకు సంబంధించి కేంద్రం బాధ్యత చాలా కీలకమైనది. లాక్ డౌన్ లు, నియంత్రణలే కాదు. ఏ వయసు వారికి వ్యాక్సిన్ ఇవ్వాలనే అంశాలనూ , సరఫరాను కేంద్రమే నియంత్రిస్తోంది. నిర్దిష్టమైన ఛార్జీలను మాత్రం కేంద్రం సూచించడం లేదు. సగటు మనిషి లక్షల రూపాయలు వైద్యానికి వెచ్చించలేడు. ఫీజుల విషయంలో నిర్దిష్ట పరిమితి దాటిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యంత్రాంగాలు ఆయా ఆసుపత్రులకు కళ్లెం వేయాలి. ఆరోగ్య అత్యవసర పరిస్థితిలో ప్రయివేటు ఆసుపత్రులు ధనార్జనకు ప్రయత్నించడం వృత్తి నియమాలకే సిగ్గు చేటు. అయితే అందివచ్చిన అవకాశాన్ని ఎవరూ విడిచిపెట్టడం లేదు. నిన్నామొన్నటి వరకూ చికిత్సకు వినియోగించే రెమ్‌డెసివర్ మందు అయిదు వేల నుంచి 15వేల రూపాయల వరకూ విక్రయించారు. తాజాగా కేంద్రం జోక్యంతో దాని ధర కంపెనీలను బట్టి తొమ్మిది వందల రూపాయల వరకూ దిగివచ్చింది. ప్రకటన అయితే కంపెనీలు చేశాయి. అయితే ఆచరణలో దీనిని ఎంతవరకూ అమలు చేస్తాయో వేచి చూడాలి.

ఆసుపత్రులు, ఫార్మాకంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి సామాన్యుని జేబుకు చిల్లు పొడుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిండికేట్ గా మారితే మాత్రం నియంత్రిత ధరలను అమలు చేయడం సాధ్యం కాదు. కేవలం కాగితాలకే తగ్గింపు ధరలు పరిమితమవుతాయి. దీనిపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. అత్యధికంగా రెమ్‌డెసివర్ పేరుతోనే ఆసుపత్రులు అధిక ఛార్జీలకు తెర తీస్తున్నాయి. అప్పుడప్పుడు మంత్రులు, అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దోపిడీని సహించమంటూ మాటవరస హుంకరింపులు వినిపిస్తున్నారు. ప్రయివేటు ఆసుపత్రులను సందర్శించి , అక్కడ అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకుంటున్న దాఖలాలు లేవు. బాధిత కుటుంబాలు రుణాల ఊబిలో కూరుకుపోతూ ఏ మేరకు ఛార్జీలు చెల్లిస్తున్నాయో తెలుసుకోవడం లేదు. అసలు ఇటువంటి తీవ్ర రుగ్మతల విషయంలో ప్రజారోగ్యానికి పూర్తి పూచీకత్తు ప్రభుత్వాలే వహించాలి. ప్రయివేటు ఆసుపత్రుల ఫీజులుసైతం సర్కారే చెల్లించాలి. కరోనా సేవలకు నిర్దేశిత రుసుమును మాత్రమే విధించేలా చూడాలి. నిజానికి నూటికి తొంభై అయిదు శాతం కేసులు హోమ్ ఐసోలేషన్ తోనే నయమవుతాయనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్క. కానీ రకరకాల భయాల కారణంగా ప్రజలు ఎగబడుతున్నారు. ఎవరిని ఆసుపత్రుల్లో చేర్చుకోవాలనే దానిపై నియంత్రణ లేదు. డబ్బులు చెల్లించే స్తోమత ఉంటే చాలు ప్రయివేటు ఆసుపత్రులు అడ్మిషన్లు ఇచ్చేస్తున్నాయి. ప్రతి ప్రయివేటు ఆసుపత్రిని రెవిన్యూ, మునిసిపల్ యంత్రాంగం పరిధిలోకి తెచ్చి ఫీజులు, అడ్మిషన్ల విషయంలో అదుపు చేయడం తక్షణ అవసరంగా కనిపిస్తోంది. ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్య పద్ధతులపై నిఘా పెట్టాలి. దేశంలో అందరికీ వాక్సిన్ లభించి భద్రతతో కూడిన, భరోసాతో నిండిన సాధారణ జీవనం ఇప్పట్లో లభించేలా కనిపించడం లేదు. ఇప్పటికే ఒక డోసు వాక్సిన్ ఇచ్చిన వారికి రెండో డోసు ఇవ్వడానికే వెదుకులాట కొనసాగుతోంది. 45 సంవత్సరాలు పైబడిన వారికి వాక్సిన్ ఇస్తామన్న ప్రభుత్వ హామీ పూర్తి కావడానికి ఎంతకాలం పడుతుందో చెప్పలేం. యూనివర్శల్ వాక్సినేషన్ చేసేందుకు అవసరమైనన్ని యూనిట్లు మన వద్ద లేవు. ఉత్పత్తి చేయాలంటే కూడా రెండు సంవత్సరాల వరకూ పట్టవచ్చంటున్నారు. తొలిదశలో క్రమేపీ తగ్గుముఖం పట్టినట్లే మలి విడత విజృంభణ కూడా సహజమైన విధానంలోనే కనుమరుగు కావచ్చు. అంతవరకూ జాగ్రత్తగా ఉండటమే అత్యుత్తమం. ప్రభుత్వాలు అంతవరకూ ప్రజల ఆర్థిక భద్రతకు సైతం భరోసాను ఇవ్వాలి. మెడికల్ మాపియా కట్టుతప్పకుండా తన ప్రజలను వారి నుంచి కాపు కాచుకోవాలి. లేకపోతే భయాందోళనలను మరింతగా నగదుగా మార్చుకునేందుకు తెగిస్తాయి.



## తమిళ 'రంగస్థలం'పై రామ్ చరణ్ కటౌట్.. ఇవాళే టీజర్!




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ యాక్టింగ్ పవర్ ఎంతో చాటిచెప్పిన చిత్రం 'రంగస్థలం'. అప్పటి వరకు ఉన్న ఇమేజ్ చట్రాన్ని దాటుకొని ఫార్ములా చిత్రాలను పక్కకు నెట్టి కేవలం పెర్మార్మెన్స్ మీద బేస్ అయిన చిత్రం చేశాడు చెర్రీ. ఈ మూవీ చూసిన తర్వాత.. చెవులు సరిగా వినిపించని క్యారెక్టర్లో చిట్టిబాబు కనిపించాడే తప్ప.. రామ్ చరణ్ అగుపించలేదన్నది అందరి మాట!నటనలో రామ్ చరణ్ కు ఎంతటి ప్రశంసలు తెచ్చిందో.. నిర్మాతకు అంతే మొత్తం కలెక్షన్లు మోసుకొచ్చిందీ చిత్రం. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించిన అద్భుత 'రంగస్థల' నాటకాన్ని.. తమిళ తెరపై ప్రదర్శించేందుకు రంగం సిద్ధమైంది. ఈ డబ్బింగ్ చిత్రాన్ని ఈ నెల 30న రిలీజ్ చేయబోతున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు పంపిణీదారు 7జీ ఫిలిమ్స్ శివ.అయితే.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కొవిడ్ విజృంభిస్తున్న నేపథ్యంలో.. తమిళనాట కూడా థియేటర్లపై ఆంక్షలు విధించారు. అక్కడ ఎప్పటి నుంచో 50 శాతం ఆక్యుపెన్సీ నిబంధన అమల్లో ఉంది. దీంతో.. పెద్ద చిత్రాలు విడుదల కావట్లేదు. చిన్న సినిమాలు డబ్బింగ్ చిత్రాలు విడుదలవుతున్నాయి. దీంతో.. డబ్బింగ్ కేటగిరీలో విడుదలవుతున్న 'రంగస్థలం' ప్రదర్శనకు ఇదే సరైన సమయం అని భావించి రిలీజ్ కు సిద్ధం చేస్తున్నారు.ఇందులో భాగంగా.. ఇవాళ సాయంత్రం 5 గంటలకు టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. నిజానికి.. ఇలాంటి చిత్రాలను తమిళ ప్రేక్షకులు ఆదరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రియలిస్టిక్ గా ఉండే చిత్రాలను వారు ఎక్కువగా అభిమానిస్తుంటారు. మరి ఈ సినిమా అక్కడ ఎలాంటి రిజల్ట్ నమోదు చేస్తుందో చూడాలి.

## "ఏక్ మినీ కథ" సెకండ్ సింగిల్ కు మంచి రెస్పాన్స్.!




ఓ పక్క భారీ చిత్రాలతో పాటుగా కొత్త దర్శకులకు కూడా అవకాశం ఇస్తూ.. వరుస విజయాలు అందుకుంటున్న నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్. దీనికి అనుబంధ సంస్థగా యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మొదలు పెట్టారు. ఈ బ్యానర్ లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఏక్ మినీ కథ చిత్ర ఫస్ట్ లుక్ ఈ మధ్యే విడుదలైంది. 'డజ్ సైజ్ మేటర్స్' అంటూ పోస్టర్ లో ఉన్న మ్యాటర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.గోల్కొండ హై స్కూల్, పేపర్ బాయ్ లాంటి సినిమాతో నటుడిగా గుర్తింపు సంపాదించుకున్న సంతోష్ శోభన్ ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నారు. ఈయన లుక్ కు అద్భుతమైన స్పందన వస్తుంది. ఈ మధ్యే విడుదలైన ఈ మాయలో.. లిరికల్ సాంగ్ విడుదలైంది. దీనికి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్ర ఆడియో నుంచి మరో పాట విడుదలైంది.సామిరంగా అంటూ సాగే ఈ పాట విడుదలైన అతి కొద్ది సమయంలోనే సోషల్ మీడియాలో విశేష స్పందన అందుకుంటూ చాట్ బస్టర్ గా మారింది. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా లాంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు మేర్లపాక గాంధీ కథ అందించారు.కార్తీక్ రాపోలు ఏక్ మినీ కథ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రవీందర్ ప్రొడక్షన్ డిజైనర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గోకుల్ భారతి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం సమకూరుస్తున్నారు. సత్య ఎడిటింగ్ బాధ్యతలు తీసుకున్నారు. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు చిత్ర యూనిట్ త్వరలోనే తెలియజేయనున్నారు.

## తెలుగు ప్రేక్షకులకు నాది బాగా నచ్చింది: శృతిహాసన్



అప్పటి వరకూ వరుస వైఫల్యాలతో కొనసాగిన శృతిహాసన్ దశ.. గబ్బర్ సింగ్ తో మారిపోయింది. ఆ చిత్రం బంపర్ హిట్ కొట్టడంతో.. స్టార్ స్టేటస్ వచ్చేంది బ్యూటీకి. ఆ తర్వాత వరుస విజయాలతో దూసుకుపోయింది. సుమారు దశాబ్ద కాలంపాటు టాప్ స్టార్ గా కొనసాగుతోంది. అయితే.. ఈ అమ్మడికి ఒక వెలితి ఉంది.అదే డబ్బింగ్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించినప్పటికీ.. అందులోని గొంతు ఆమెది కాదు. తెలుగులో ఇప్పటి వరకూ డబ్బింగ్ చెప్పలేదు శృతిహాసన్. ఇతరులతోనే నెట్టుకొచ్చింది. అయితే.. సినిమాను పూర్తిగా ఆస్వాదించాలంటే.. సొంత గొంతు ఉండితీరాల్సిందే. అప్పుడే ఏ నటికి నటుడికి అయినా.. తమ పాత్రను చూసినప్పుడు కిక్కొస్తుంది.అయితే.. ఇటీవల నెట్ ఫ్లిక్స్ లో విడుదలైన 'పిట్టకథలు' సిరీస్ లో సొంతంగా డబ్బింగ్ చెప్పుకుంది శృతి. ఆమె గొంతుకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో.. రాబోయే తన సినిమాలకు సైతం డబ్బింగ్ చెప్పాలని ఆశగా ఉందని చెబుతోంది శృతి."పిట్ట కథలు సిరీస్ లో నేనే డబ్బింగ్ చెప్పుకున్నాను. తెలుగులో డబ్బింగ్ చెప్పడం ఇదే మొదటిసారి. నా గొంతు తెలుగు ప్రేక్షకులకు బాగా నచ్చింది. అందుకే.. భవిష్యత్ లో డబ్బింగ్ చెప్పుకోవాలని అనుకుంటున్నాను" అని మనసులో మాట వెల్లడించిందీ బ్యూటీ.కాగా.. రెబల్ స్టార్ ప్రభాస్ సరసన 'సలార్' రాణీగా కనిపించబోతోందీ అమ్మడు. ఈ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. మరో వెబ్ సిరీస్ లోనూ నటిస్తోంది శృతి.

## 'మాస్టర్' పీస్ ను రిపీట్ చేస్తున్న కమల్ డైరెక్టర్

యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ తో ట్యాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న చిత్రం 'విక్రమ్'. విభిన్నమైన నేపథ్యంలో కమల్ హాసన్ ను చాలా విభిన్నంగా చూపిస్తున్న ఈ సినిమా లో మలయాళ స్టార్ నటుడు ఫహద్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా ను పాన్ ఇండియా రేంజ్ లో రూపొందిస్తున్న దర్శకుడు లోకేష్ మరో స్టార్ నటుడిని ఈ సినిమా కోసం ఎంపిక చేసినట్లుగా తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. విక్రమ్ సినిమా లో కమల్.. ఫహద్ లతో పాటు మరో నటుడు విజయ్ సేతుపతి కూడా నటించబోతున్నారు. ఈ ముగ్గురు కూడా ముగ్గురే. ఇలాంటి కాంబినేషన్ ఒకటి వస్తుందని ఊహించలేదు అంటూ తమిళ సినీ అభిమానులు ఉవ్విల్లూరుతున్నారు.లోకేష్ గత చిత్రం మాస్టర్ లో విజయ్ ను మించి విలన్ గా నటించిన విజయ్ సేతుపతికి మంచి పేరు వచ్చింది. సినిమా సక్సెస్ కు విజయ్ సేతుపతి కారణం అంటూ వార్తలు వచ్చాయి అంటే ఏ రేంజ్ లో ఆయన నటించాడో అర్థం చేసుకోవచ్చు. అంతటి అద్భుత నటన కనబర్చి మాస్టర్ పీస్ అనిపించుకున్న విజయ్ సేతుపతికి విక్రమ్ సినిమాలో మరో బెస్ట్ పాత్రను లోకేష్ కనగరాజ్ ఆఫర్ చేయడం జరిగిందట. ఆయన ఆఫర్ ను కాదనుకుండా విజయ్ సేతుపతి ఓకే చెప్పాడని కూడా తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పునః ప్రారంభం అయ్యింది.కమల్ హాసన్ తమిళనాడు ఎన్నికలతో బిజీగా ఉండటం వల్ల రెండు నెలల పాటు వాయిదా వేశారు. ఇటీవల షూటింగ్ ను ప్రారంభించడంతో పాటు ఫహద్ మరియు విజయ్ సేతుపతిలు కూడా షూటింగ్ లో పాల్గొంటున్నట్లుగా తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.



## ఆ మెగా రీమేక్ ఇంకా స్క్రిప్టు రెడీ కాలేదా?



ఒక సినిమా తరవాత ఒకటి కూల్ గా చేయడం ఒక ఎత్తుగడ. అలా కాకుండా లాక్ డౌన్ సమయంలో ఒకేసారి నాలుగు సినిమాల్ని ప్రకటించారు మెగాస్టార్ చిరంజీవి. నవతరం హీరోలకు ఏమాత్రం తీసిపోని స్పీడ్ చూపించారు. తన తదుపరి చిత్రాలకు పని చేస్తున్న నలుగురు దర్శకుల్ని పరిచయం చేయడమే గాక వారితో బౌండ్ స్క్రిప్ట్ కోసం వర్క్ చేయించారు చిరు.అందులో లూసీఫర్ రీమేక్ ఒకటి. ఈ చిత్రానికి తని ఒరువన్ ఫేం మోహన్ రాజా దర్శకత్వం వహించనున్నారు. రారాజుకింగ్ మేకర్ అనే టైటిల్స్ పరిశీలిస్తున్నారని కథనాలొచ్చాయి. మలయాళ వెర్షన్ కంటే భిన్నంగా తెలుగు ఆడియెన్ ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్టును రెడీ చేశారు మోహన్ రాజా. అయితే అది చిరుకి వందశాతం నచ్చడం లేదని టాక్ వినిపిస్తోంది. దీంతో పదే పదే కరెక్షన్స్ చేయిస్తున్నారట.కారణం ఏదైనా లూసీఫర్ రీమేక్ ఆలస్యమవుతోంది. ఏప్రిల్ తొలివారంలో ప్రారంభం కావాల్సి ఉన్నా.. ప్రస్తుతం సెకండ్ వేవ్ ప్రభావం తీవ్రంగానే ఉంది. స్క్రిప్టు పరంగా కొన్ని దిద్దుబాట్లతో పాటు సెకండ్ వేవ్ ఉధృతి తగ్గాల్సి ఉంటుంది. అందుకే ఇప్పటికీ ఆలస్యం చేస్తున్నారట. మరోవైపు కొరటాల దర్శకత్వంలోని ఆచార్యను పూర్తి చేయాలని చిరు కృతనిశ్చయంతో ఉన్నారు. సెకండ్ వేవ్ వల్ల ఈ సినిమా వాయిదా పడిన సంగతి తెలిసినదే.అయినా ఒక భాషలో తెరకెక్కి విజయం సాధించిన చిత్రాన్ని రీమేక్ చేయాలంటే చాలా సవాళ్లు ఉంటాయి. ఫ్లేవర్ మారిపోతుందన్న భయం ఒక వైపు.. నేటివిటీ సమస్యలు ఇంకోవైపు.. వీటన్నిటినీ బ్యాలెన్స్ చేస్తూ స్క్రిప్టు రెడీ చేసి మెప్పించడం అంటే ఆషామాషీ కాదు. మోహన్ రాజాకు ఛాన్స్ దక్కినా కానీ.. ప్రస్తుతం చిరును ఒప్పించేందుకు చాలానే చెమటోడ్చాల్సి వస్తోంది.

## హీట్ తగ్గాలంటే బార్లీ తాగాలన్న ఫిట్నెస్ ఫ్రీక్ రకుల్



వేసవి కాలంలో అధిక వేడిమి వల్ల వడదెబ్బకు లోనవ్వడం శరీరం డీహైడ్రేట్ కావడం వంటి సమస్యలు నిరంతరం చూసేదే. అయితే అలా అవ్వకుండా ఉండాలంటే దానికి ఫిట్నెస్ ఫ్రీక్ రకుల్ ఇచ్చిన టిప్ అద్భుతం.రకుల్ ఇంతకీ ఏం చెప్పారు? అంటే.. చాలా సింపుల్ గా బార్లీ నీళ్లు తాగమని తెలిపారు. పండ్లు పండ్ల రసాలు అందుబాటులో లేనివారికి కూడా బార్లీ అనేది అందుబాటు ధరల్లో ఉండే పానీయం. దానిని స్వయంగా ఇండ్లలోనే సామాన్యులు తయారు చేసుకోవచ్చు.ఆరోగ్య స్పృహ ఉన్న ఫిట్నెస్ ప్రేమికురాలు అయిన రకుల్ ప్రీత్ సింగ్ వేసవిలో మన శరీరాన్ని ఎలా చల్లగా ఉంచుకోవాలో ఇన్ స్టాగ్రామ్ లో వెల్లడించారు. ఒక గ్లాసు బార్లీ నీటిని పట్టుకొని ఉన్న చిత్రాన్ని పంచుకుని..వేసవి వేడిని తగ్గించాలని ఆలోచిస్తున్నారా? బార్లీ నీరు మీ రక్షణకు సిద్ధం అని వ్యాఖ్యను జోడించారు.ఇంతకీ ఈ పానీయాన్ని సూచించినది ఎవరు? అంటే..సూపర్ కూల్ న్యూట్రిషనిస్ట్ మున్ మున్ గనేరివాల్ సూచించారు. ఇది వేసవి కష్టాల నుండి మిమ్మల్ని దూరం చేస్తుంది అని తెలిపారు. ఉబ్బరం మొటిమలు లేదా ఏదైనా జీర్ణ సమస్యలు ఉన్నా బార్లీ సేవించాలని రకుల్ తెలిపారు.బార్లీతో ప్రయోజనాలు ఎన్నో. దేహం నుంచి విషాన్ని క్లియర్ చేయడానికి యూరినరీ ఇన్ఫెక్షన్లను తొలగించడానికి బార్లీ సాయపడుతుంది. కిడ్నీ రాళ్లతో బాధపడేవారు కూడా దీనిని వినియోగిస్తారు. రకుల్ వంటి ఫిట్నెస్ ఫ్రీక్ దీనిని సూచించడం మరింత మైలేజ్ ని పెంచుతుంది.రకుల్ కెరీర్ మ్యాటర్ కి వస్తే అరడజను సినిమాలతో బిజీ. క్రిష్ తెరకెక్కించిన జంగిల్ బుక్ లో వైష్ణవ్ సరసన రకుల్ నటించారు. ఈ మూవీ త్వరలో రిలీజ్ కానుంది. బాలీవుడ్ మూవీ అటాక్ రిలీజ్ కి రావాల్సి ఉంది. సర్దార్ కా గ్రాండ్సన్ - అయలాన్ అనే చిత్రాలతో బిజీ. మేడే- థాంక్స్ గాడ్ - డాక్టర్ జి - ఇండియన్ 2 చిత్రాలు సెట్స్ పై ఉన్నాయి.

## ఫైనల్ గా సల్మాన్ భారీ చిత్రం ఇలా విడుదల.!



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ నటించిన లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ చిత్రం "రాధే". మల్టీ టాలెంటెడ్ దర్శకుడు ప్రభుదేవా తెరకెక్కించిన ఈ చిత్రంపై భారీ అంచనాలే నెలకొన్నాయి. కానీ అనూహ్యంగా కరోనా మళ్ళీ అడ్డంకిగా మారింది. అయితే మరి ఈ భారీ చిత్రం విడుదల పై గత కొన్నాళ్ల నుంచి సస్పెన్సు కొనసాగుతూ వస్తున్న నేపథ్యంలో మేకర్స్ ఆ సస్పెన్సుకు తెర దించారు.ఎట్టకేలకు ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని వచ్చే మే 13న అటు థియేటర్స్ లోనూ అలాగే ఓటిటి లో కూడ నేరుగా విడుదల చెయ్యాలని కన్ఫర్మ్ చేసారు. అయితే ఓటిటిలో జీ ప్లెక్స్ లోని పే పర్ వ్యూ గా కొంత రుసుము చెల్లించి థియేటర్స్ కు వెళ్లి రిస్క్ తీసుకోము అన్నవారు చూసేలా తీసుకొచ్చారు. మొత్తానికి మాత్రం సల్లూ భాయ్ మోస్ట్ అవైటెడ్ చిత్రం ఇలా రెండు రకాలుగా ఏకకాలంలో విడుదలకు రెడీ అయ్యింది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989